ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 140, పేజీలు : 12 వెల : 6.50



పలకరించిన నైరుతి పులకించిన తిరుమల 2లో

పవన్! కాకినాడ నుంచి పోటీచెయ్, ఓడిస్తా: ద్వారంపూడి 10లో




## మరో వారం ఒంటిపూట బడులే..

### ఎండలకారణంగా పొడిగింపు: మంత్రి బొత్స

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎండలు కారణంగా రాష్ట్రంలో మరో వారం పాటు ఒంటి పూట మాత్రమే పాఠశాలలను నిర్వహిస్తామని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 3వ తరగతి నుంచి పాఠ్యాంశాల వారిగా సబ్జెక్ట్ టీచర్లతో బోధన ఉంటుందన్నారు ఆరవ తరగతి నుంచి పైస్థాయి వరకు ఇంటరాక్టివ్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిసెంబరు 21వ తేది నాటికి ఆరవ తరగతి ఆపై తరగతులన్నింటికి ఇంటరాక్టివ్ ప్యానెల్స్ పెట్టాలన్నదే లక్ష్యమన్నారు. నూతన విద్యావిధానం, విద్యాబోధనపై టీచర్లుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇందు కోసం రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీలను కుడా ఎంపిక చేసామన్నారు. సోమవారం మంత్రి బొత్స సత్య నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయునికి బోధనేతర పనులు అప్పగించమన్నారు. అంతేకాకుండా పూర్తి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేసామన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమయ్యామని వారి సహకారంతో విద్యా

≫2



# ఇక 'పోలవరం' చకచక

### ● ప్రాధాన్యతా ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ ● పోలవరం తొలిదశ బడ్జెట్‌కు రూ. 2,911 కోట్ల విడుదలపై కేబినెట్‌కు నోట్ ● ఆగస్టు నాటికి అవుకు ప్రాజెక్టు రెండో టన్నెల్ పూర్తి: సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరుకుంటున్న సమయంలోనే లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కుడా దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతా నిర్దేశించుకున్న ప్రాజెకులపై పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాగునీటి పథకాల నిర్మాణ పనుల ప్రగతిని 15 రోజులకోసారి కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా సమీక్షించుకోవాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సిఎం జగన్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో ముందుగా ఎపికి నాలుగు జాతీయ జల అవార్డు (నేషనల్ వాటర్ అవార్డ్సు-2022) దక్కించుకోవడంపై హర్షాన్ని వ్యక్తం చేసిన సిఎం జగన్, జలవనరుల శాఖ అధికారులు, ఆ శాఖ మంత్రి అంబటి రాంబాబును అభినందించారు. అనుసరణగా జరిగిన సమావేశంలో సిఎం జగన్ అధికారులతో మాట్లాడుతూ ఖరీఫ్ తరుణం ఆరంభమవుతున్న దశలో సాగునీటి విడుదలపై తీసుకున్న చర్యల గురించి ప్రశ్నించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగానే సకాలంలో ఖరీఫ్ సాగుకోసం క్యాలెండరు ప్రకారం రైతులకు సేద్యపు నీరు విడుదల చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. ఇప్పటికే గోదావరి, కృష్ణాడెల్టా, తోటపల్లి కింద ప్రాంతాలకు సాగునీరు విడుదల చేసామని వెల్లడించారు. ఇసిఆర్ఎస్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో పనులు చురుగ్గా సాగుతున్నట్లు అధికారులు ఇచ్చిన నివేదికలకు అనుగుణంగానే మరింత వేగంగా పనులు జరగాలన్నారు.

ఇసిఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-1లో శాండ్‌ఫిల్లింగ్, వైబ్రో కాంపాక్షన్ పనులు పూర్తయ్యాయని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. గ్యాప్-2 వద్ద కుడా ఇదే పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కేంద్ర జలశక్తిశాఖ, కేంద్ర జలమండలి అధికారులు గైడ్ బండ్‌లో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారని సిఎం జగన్‌కు తెలిపారు. నేల స్వభావంలో మార్పులు కారణంగా ఇది ఒదిగి ఉండొచ్చని అనుమానాన్ని కమిటీ వెల్లడించిందని తెలిపారు.

దెబ్బతిన్న ప్రాంతాన్ని రాక్ డంప్‌తో సిమెంట్ స్లర్రీతో నింపాలని, గేబియన్స్‌తో సపోర్టు ఇవ్వాలని కమిటీ సూచించిందని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఆమేరకు పనులు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పూర్తి విశ్లేషణ తరువాత శాశ్వతంగా చేయాల్సిన మరమ్మత్తులను

≫2

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

### సిఎం జగన్, మంత్రులు, ఎంపి 'మోపిదేవి' కుటుంబ సభ్యులకు ఇలాగే జరిగితే ఊరుకుంటారా ?

### అమరనాథ్ కుటుంబానికి చంద్రబాబు పరామర్శ, రూ.10లక్షల చెక్కు అందజేత



సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

**చెరుకుపల్లి (బాపట్ల జిల్లా), జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వీటికి కారకులైన ఏ ఒక్కరినీ కూడా రానున్న కాలంలో వదిలిపెట్టే ప్రసక్తేలేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. మండలంలోని ఉప్పాలవారిపాలెం గ్రామంలో యువకుల చేతిలో హత్యకు గురైన ఉప్పాల అమరనాథ్ కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. ముందుగా అమరనాథ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి చదివే విద్యార్థి తన అక్కను వేధిస్తున్న యువకులను వేధించవద్దన్నందుకు నోట్లో కాగితాలుకుక్కి కాళ్ల చేతులుకట్టేసి పెట్రోలు పోసి తగుల పెట్టటం అత్యంత దారుణమైన సంఘటన అని అన్నారు. నిందితులను ఏ మాత్రం ఉపేక్షించరాదని ప్రభుత్వం ఈ చర్యకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. మృతుని కుటుంబానికి పార్టీపరంగాఎప్పుడూ అండగాఉంటానని మృతుని తల్లి, సోదరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

**మృతుని కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత**

ఈ సందర్భంగా రూ.10లక్షల చెక్కును చంద్రబాబు బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

మృతుని అక్క హేమశ్రీ చదువుకున్నంత

≫2



## 'రా' చీఫ్‌గా రవిసిన్హా

**న్యూఢిల్లీ, జూన్ 19:** కేబినెట్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి రవిసిన్హాను పరిశోధన విశ్లేషణ విభాగం (రా) చీఫ్‌గా కేంద్రం నియమించింది. ప్రస్తుతం చీఫ్‌గా ఉన్న సామంత్ గోయల్ ఈనెల 30వ తేదీ

≫2

## మత్స్యకారులకు అండగా ఉంటాం

### అధికారం ఇస్తే 10 లక్షల ఆర్థిక సాయం: పవన్

**కాకినాడ సిటీ, జూన్ 19,ప్రభాతవార్త:** తమకు అధికారం ఇస్తే ఉత్పత్తి కులాల అభివృద్ధికి కృషి చేస్తానని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ తెలిపారు. సోమవారం కాకినాడ జగన్నాథపురం ఏటిమోగ మత్స్యకార ప్రాంతాలలో పవన్ పర్యటించారు. తొలుత ఒక బోటుపై సముద్రంలో కొంతసేపు తిరిగి అక్కడ సమస్యలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ మాట్లాడారు. భారతదేశం ఉత్పత్తి కులాల సమాహారమని, దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి కులాలు, బిసి వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. భారతదేశ జిడిపిలో మత్స్యకారుల కష్టం వేల కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. అలాంటి మత్స్యకారులు

≫2



సోమవారం కాకినాడలో మత్స్యకారుల సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్




# ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా హరితహారం కార్యక్రమం

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుగా భావించి ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా జూలై 3, 2015 సంవత్సరంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కోట్లాది మొక్కలు నాటి సంరక్షించడంతో పచ్చదనం ఫరిడ విల్లుతున్నదని అన్నారు. ప్రతి గ్రామంలో ఒక నర్సరీ, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి పచ్చదనం పెంచడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరంలో జిల్లాలో 9వ విడత హరితహారం కార్యక్రమం 44 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం ఒకే రోజు 6 లక్షల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుకు లక్షలాది మొక్కలు నాటి భావితారాలకు అందివ్వాలని మంత్రి తెలిపారు. ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కేబుల్ బ్రిడ్జిను ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, డిఈ మాసూద్, కార్పొరేటర్లు ఆకుల పద్మప్రకాష్, కోల మాలతి సపంత్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- జిల్లా వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ హరితోత్సవ వేడుకలు**

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ప్రగతితోపాటు పర్యావరణ పరిరక్షణకు సమ ప్రాదాన్యతనిస్తుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా సిరిసిల్ల పట్టణంలోని రగుడు జంక్షన్ వద్ద తెలంగాణ హరితోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పవర్‌లూం టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రైతు బంధు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణిలతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. సిరిసిల్ల మున్సిపల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఆకుపచ్చని హరితహారం ఆవశ్యకతను తెలిపేలా వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అదిక ప్రాదాన్యతనిస్తూ హరితహరం అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గత ఎనిమిది విడతల్లో హరితహారంలో బాగంగా సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో బాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందన్నారు. అదే స్పూర్తితో ఈ సంవత్సరం కూడ తొమ్మిదో విడత హరితహారంలో అందరు బాగస్వామిలై మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నీటి పారుదల శాఖ భూముల్లో మొక్కలు నాటేందుకు ప్రభుత్వం సంపద వనాలు అనే కార్యక్రమం ఈ రోజు ప్రారంబించిందని తెలిపారు. మన జిల్లాలో పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పార్కుల అభివృద్దితో పాటు వెంకటాపూర్ సమీపంలో అర్బన్ పారెస్ట్ పార్కును ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పచ్చదనం భవిష్యత్ తరాలకు వరమని, ప్రకృతి సంపదను కాపాడడం ముఖ్యమని కలెక్టర్ పెర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా మాట్లాడుతూ తెలంగాణ హరితహరంతో భరతమాతకు మణిహారాన్ని అందించిన గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ది సంక్షేమమే ద్యేయంగా పాలనను సాగిస్తూ పర్యావరణాన్ని రక్షించే మంచి ఆలోచనలతో తెలంగాణను హరిత తెలంగాణగా మార్చే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా హరితహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వృద్ధురాలిపై అత్యాచారం, హత్య కేసులో

# పదేళ్ల జైలు శిక్ష

మానకొండూర్, ప్రభాతవార్త : వృద్ధురాలిపై అత్యాచారం, హత్య చేసి మృతికి కారణమైన నిందుతుడికి 14 సంవత్సరాల జైలు శిక్ష, పదివేల జరిమాన జిల్లా అదనపు జడ్జీ శ్రీవాణి విధించినట్లు సోమవారం మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. మానకొండూర్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన కాలువ రాజు అనే యువకుడు 2016లో ఇదే గ్రామానికి చెందిన ఓ వృద్దురాలిపై అత్యాచారం చేసి, బకెట్‌తో చితకబాది హత్య చేసిన ఘటనలో సీఐ కరుణాకర్‌రావు విచారణ చేపట్టగా, అప్పటి సీఐ కరుణాకర్‌రావు, స్థానిక మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ ముగ్గురు సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు ఎదుట హాజరు పరచగా ముగ్గురు నిందితులకు ఏ1కాల్వ రాజు, (14సంవత్సరాలు), ఏ2కాల్వ శ్రీనివాస్, ఏ3కాల్వ కొమురయ్య(సంవత్సర కాలం)శిక్ష, జరిమానా విధిస్తున్నట్లు జిల్లా అదనపు జడ్జీ తెలిపారు. రాజు గతంలో మరో వృద్దురాలపై అత్యాచార కేసులో 10సంవత్సరాలు జైల్లోనే ఉన్నాడు. నిందితులకు శిక్ష పడేలా కృషిచేసిన కోర్టు కానిస్టేబుల్ గుడ్ల యాదగిరి, సిఎంఎస్ సతీస్‌రెడ్డిని రూరల్ ఏసిపి కర్ణాకర్‌రావు, సీఐ రాజ్‌కుమార్ అభినందించారు.

## పేద విద్యార్థుల సంక్షేమానికై ఉచిత కార్పోరేట్ విద్య

మొదటి పేజీ తరువాయి

ఇంటర్మీడియెట్‌లో చేరవచ్చు. కార్పోరేట్ విద్యకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే ఆయా కళాశాలల యాజమాన్యానికి చెల్లిస్తుంది. అందులో భాగంగా కార్పోరేట్ విద్యా పథకం పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనుంది. 2023-24 విద్యా సంవత్సరంలో కార్పోరేట్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ స ంవత్సరంలో చేరాలంటే పదవ తరగతిలో 7 జిపిఎకు పైగా గ్రేడింగ్ సాధించాల్సి ఉంటుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివిలు, నవోదయ, మోడల్, గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కార్పోరేట్ కళాశాలల్లో విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, ఈబిసి, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులు ఈ పథకం కింద ధరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు తమ పూర్తి వివరాలు మీ సేవా కేంద్రాల్లోని టిఎస్ ఈ పాస్ పోర్టర్‌లోని ధరఖాస్తు పత్రంలో పొందుపరచాలి. అంతే కాకుండా 10వ తరగతి మెమో, కుల, ఆదాయ తదితర దృవీకరణ పత్రాలు, ఈమెయిల్ ఐడి, సెల్ నెంబర్, పాస్ ఫోటో స్కాన్ చేసి ధరఖాస్తుకు అనుసంధానం చేయాలి. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన స్టడీ కండక్టు సర్టిఫికెట్‌లను జత చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రుల ఆదాయ దృవపత్రాలను కూడా ధరఖాస్తులకు జత చేయాలి. పట్టణ ప్రాంతాల్లో ఉంటున్న వారికి ఏడాదికి రూ. 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న వారి వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు మించకుండా ఉండాలి. ఆధార్ కార్డు జీరాక్స్ కాపీలను సైతం జతపరచాలి. దివ్యాంగులు అంగవైకల్యానికి సంబంధించిన సదరం సర్టిఫికెట్‌ను జతచేయాలి. కార్పోరేట్ విద్యకు విద్యార్థుల ఎంపికలో రిజర్వేషన్లు పాటిస్తారు. పదవ తరగతిలో సాధించిన జిపిఎతో పాటు రిజర్వేషన్లు కూడా పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేయడం జరుగుతుంది. అనంతరం ఎంపికైన విద్యార్థుల వివరాలను కార్పోరేట్ కళాశాలలకు పంపుతారు. నిర్ణయించిన గడువులోగా ఎంపికైన విద్యార్థులు ఆయా కార్పోరేట్ కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. ప్రభుత్వం కూడా పేద విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులా, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ప్రభుత్వం కల్పించింది. ఉచితంగా విద్యార్థులు సౌకర్యాలను పొందుతున్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించి ఉజ్వల భవిష్యత్‌కు బాటులు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, నవోదయ, ఆదర్శ, గురుకుల పాఠశాలల్లో చదువుకుని 10వ తరగతిలో 7 జిపిఎకు పైగా సాధించిన పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యా సౌకర్యం కల్పిస్తుంది. ఈ అవకాశాన్ని వారి అదృష్టంగా చెప్పవచ్చు. కార్పోరేట్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సీట్లు సాధించిన పేద విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలం గా ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమం టున్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న ఆశలు కూడా నెరవేరనున్నాయి.

## ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజి తురువాయి..

ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివి ప్యాట్ గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీసారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్‌లాల్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఎం.వాసుదేవరెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి అగయ్య, ఐఎస్‌సి పార్టీ ప్రతినిధి మోహన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మున్నూరుకాపు కార్పొరేషన్ సభ్యులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపు మేరకు జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషకు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్రం తరపున మున్నూరుకాపు కార్పొరేషన్ కోసం వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు 40 లక్షల మందికిపైగా ఉన్నారని,పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారని,అధికశాతం కూలీ చేసుకొని వ్యవసాయ జీవనాధారం చేస్తున్నారని ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఉన్నత విద్యను అభ్యసించలేదని విద్యా ఉపాది ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్నారని అందుకోసం మున్నూరుకాపులకు కార్పొరేషన్ సరైన న్యాయం చేయాలని వారు అన్నారు.సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కాపుల అభివృద్ధి కోసం న్యాయమైన కోరికలు మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి రూ.5000 కోట్ల నిదులు కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాల్లో విద్యార్థుల కోసం హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దీటి అంజయ్యపటేల్,డా.అరిగెల అశోక్‌కుమార్,అంగలి రాజన్న,వంగల రమేష్,చిట్ల రవీంధర్,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే తరాలకు వనాలను అందించాలి

**-సుడాచైర్మన్ జివిఆర్, జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాబోయే తరాలకు సంపద వనాలను అందించాలని కరీంనగర్ సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఈదులగట్టపెల్లి గ్రామంలోని ఎస్సారెస్పి కెనాల్ వద్ద సంపద వనాల హరితోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించినప్పుడే భవిష్యత్ తరాలవారు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 204కోట్ల మొక్కలు నాటడం జరిగిందన్నారు. గత పాలకుల పాలనలో వనరులల సంరక్షణ గురించి ఏనాడు పట్టించుకోలదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక హరితహారం కార్యక్రమంలో ప్రతి పల్లెలో మొక్కలు నాటడంతో పచ్చదనంతో పల్లెల్లో స్వాగతిస్తున్నాయని తెలిపారు. నాటిన ప్రతిమొక్కను సంరక్షణ తీసుకోవాలని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఎస్సారెస్పి కెనాల్ వద్ద మూడు ఎకరాలల్లో సుమారుగా 2500మొక్కలు నాటేందుకు గుంతలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పల్లెలో నర్సరీ కేంద్రాల వద్ద మొక్కలు సిద్దం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఉపాధీహామీ కూలీలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, నీటి పారుదల శాఖ ఎస్ఈ శివకుమార్, నీటిపారుదల శాఖ ఇఇ నాగభూషణరావు, డీఆర్‌డీఓ శ్రీలత, అదనపు డిఆర్‌డిఓ సంధ్యారాణి, జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య, నీటిపారుదల శాఖ డీఈ సమ్మయ్య, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, సరిత, ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్‌రావు, ఎంపీఓ రాజేశ్వర్‌రావు, పారెస్టు అధికారి సరిత, ఏపీవో శ్రీనివాస్, గ్రామపంచాయితీ కార్యదర్శి స్వర్ణలత, టిఏ మమత, ఐకెపి ఏపిఎం సంతోష్, నిరంజన్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, దండబోయిన శేఖర్, గుర్రం కిరణ్, శాతరాజు యాదగిరి, మహిళ సంఘాల సభ్యులు, ఉపాధిహామీ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సిఎం జగన్‌ను కలుసుకున్న విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ,ఆడిటర్ జివి

## - తన కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారంపై సిఎం జగన్‌కు వివరించిన వైనం

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబసభ్యులు,ఆడిటర్ జీవీతో కలిసి సోమవారం సమావేశమయ్యారు.విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



కుమారుడు,కుటుంబసభ్యులు,ఆడిటర్ జీవీలను కిడ్నాప్ చేసారు.హేమంత్ అనే పాత నేరస్తుడు తన అనుచరులతో కలిసి ఒక పథకం ప్రకారం వారిని కిడ్నాప్ చేసారు. రూ.1.75కోట్లు వరకు నగదు అపహరించారు.ఈ పరిణామాల నడుమ పోలీసులు వారిని రక్షించి, నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుల నుంచి కొంత డబ్బు రికవరీ చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం ఈ ఘటన సంచలనం సృష్టించింది.రాజకీయంగాను విమర్శలకు దారి తీసింది.ఏకంగా ఎంపీ కుటుంబ సభ్యులనే కిడ్నాప్ చేయడం పోలీసు వైఫ్యలమేని ఆరోపించాయి. ఎంపీ కుటుంబానికే ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించాయి. కొందరు విపక్ష సభ్యులు ఈ అంశాన్ని అంతర్గత రాజకీయ కోణంలో విమర్శలు చేసారు.విశాఖలో శాంతిభద్రతల పరిస్థితి సరిగ్గాలేదని విపక్షాలు విమర్శలు చేసాయి.డీజీపీ రాజేంద్రనాథ్ ఈ విమర్శలను ఖండించారు.విశాఖలో శాంతిభద్రతలు సరిగ్గానే ఉన్నాయని వివరించారు.ఈ నేపధ్యంలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.ఆయనతో జరిగిన సమావేశంలో జరిగిన ఘటన వివరాలను విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వివరించారు.ఈ ఘటన తమకు ఆందోళన కలిగించినా, సీఎం జగన్ ఇచ్చిన భరోసా,గంటల వ్యవధిలో నిందితులు రౌడీ షీటరు హేమంత్‌ను అతని అనుచరులను అరెస్ట్ చేయించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదలు తెలిపారు.పోలీసులు ఈ కిడ్నాప్ వ్యవహారంలో స్పందించిన తీరును విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సీఎం జగన్ ఎదుట ప్రశంసించారు.ఈ విషయంలో విపక్షాలు కట్టుకథలు అల్లుతున్నాయని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వా ఖ్యానించారు.విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబానికి,ఆడిటర్ ఆంజనేయులకు పూర్తి రక్షణ కలిగిస్తామని సీఎం జగన్ తెలిపారు.ఒక అనుహ్య సంఘటన సందర్భంలోను ఎంతో ఆత్మస్థయిర్యంతోను.తమ పట్ల నమ్మకంతోను వ్యవహరించిన విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను సీఎం జగన్ అభినందించారు.

# రూ.40.50కోట్లతో వ్యర్థాల నిర్వహణ



## ముంబై సంస్థకు టెండర్లు
## రూ.4.15కోట్లతో అదనపు లడ్డూకౌంటర్లు
## గుజరాత్ గాంధీనగర్, రాయ్‌పూర్‌లో శ్రీవారి ఆలయాలు
## నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా వెహికల్ స్కానర్లు
## టిటిడి ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమలకొండపై ప్రతిరోజూ పోగయ్యే వ్యర్థపదార్థాలు సేకరణ, దాని నిర్వహణ మూడుసంవత్సరాల పాటు ముంబైకి చెందిన ఫెసిలిటీ ప్రాపర్టీ మేనేజర్స్ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పగించేందుకు టెండర్లు ఆమోదించారు. తిరుమలలోని శ్రీవారి సేవాసదన్, వకుళమాత విశ్రాంతి గృహం, పిఎసి 3,4 ,బిటైప్,డిటైప్ క్వార్టర్స్ప్రాంతాల్లో ఎఫ్ఎంఎస్ సేవలను అదే సంస్థకు అప్పగించేందుకు 29.50కోట్లతో టెండర్లు ఆమోదం తెలిపారు. తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు అదనపు లడ్డూలను విక్రయించేందుకు వీలుగా ఇప్పటికే ఉన్న 61వరకు లడ్డూకౌంటర్లతో బాటు అదనంగా మరికొన్ని లడ్డూకౌంటర్లు నిర్మించేందుకు 4.15కోట్ల రూపాయలతో ఆమోదం తెలియజేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో, ఛత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాదాపు ఐదుగంటలపైగా తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, మూరంశెట్టి రాములు, మారుతీప్రసాద్,మధుసూదన్‌యాదవ్, పార్థసారధి, టిటిడి జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీలతో కలసి నిర్వహించారు. ఈ సమావేశంలో తీర్మానించిన వివరాలను సాయంత్రం మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు ఎలాంటి నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో మరింత నిశితంగా పటిష్టంగా తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించి నిషేధిత పదార్థాలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల వెహికల్ స్కానర్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛతిరుమలలో వివిధ ప్రాంతాల్లో స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తకుండీల ఏర్పాటుకు 3.10కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతినిచ్చారు. టిటిడిలోని వివిధ విభాగాల అవసరాల కోసం పనిభారం మేరకు అవసరమైనన్ని కంప్యూటర్లు కొనుగోలుకు 7.44కోట్లు మంజూరుకు ఆమోదించారు. 4.15కోట్ల రూపాయల శ్రీవాణి నిధులతో కర్నూలు జిల్లా అవుకు మండలం సీతారామాపురం గ్రామంలోని పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి 4రాజగోపురాల నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు.దాతల నుంచిసేకరించే 4కోట్ల రూపాయలు విరాళాలతో కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో అన్నప్రసాద భవనం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నంద్యాలజిల్లా యాగంటిలో 2.40 కోట్ల రూపాయలతో టిటిడి కల్యాణమండపం నిర్మాణం చేపట్టనున్నారు. ధర్మప్రచారంలో భాగంగా జమ్మూలో 24నెలల వ్యవధిలో వెంకన్న ఆలయం నిర్మించి, మహాసంప్రోక్షణతో భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు. తెలంగాణా సిద్దిపేటలో దేవదేవుడు వెంకన్న ఆలయ నిర్మాణానికి 6ఎకరాల స్థలం కేటాయిస్తామని సిఎం కెసిఆర్ రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌కు లేఖరాశారన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతో అక్కడ స్వామివారి ఆలయం నిర్మిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా రోజుకు వెయ్యిటిక్కెట్లు కేటాయించగా ఇందులో 500 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో ముందుగానే విడుదల చేస్తున్నామని, మిగిలిన టిక్కెట్లు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో జారీ చేస్తున్నామన్నారు. భక్తులు ఈ టిక్కెట్లు పొంది ప్రశాంతంగా దేవదేవుడిని కులశేఖరపడి వద్ద నుంచి దర్శనం చేసుకుని సంతృప్తిచెందుతున్నారన్నారు.



# ఎస్వీ అన్నప్రసాదంకు విరాళం

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా,శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలను మరింతగా భక్తులకు అందించేందుకు వీలుగా దాతలు విరాళాలందిస్తున్నారు. సోమవారం తిరుమల అన్నమయ్యభవనంలో 2లక్షలు రూపాయలు చెక్కును రాఘవేంద్ర టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.



# వెంకన్న సేవలో విద్యారణ్యభారతిస్వామి

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం పీఠాధిపతి జగద్గురు విద్యారణ్యభారతి తీర్థస్వామి దర్శించుకున్నారు.శిష్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న విద్యారణ్య భారతి స్వామికి ఆలయ పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి,అర్చకులు ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆనందనిలయంలోని వెంకన్నను దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనసేన నేత పవన్‌ది రౌడీ మనస్తత్వం

### ఆయన ఎవ్వరిని ఏమీ చేయలేరు - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత తరచు చంద్రబాబు రాసిచ్చిన రాత ప్రతిని బట్టి తనకు ప్రాణహని ఉందంటూ



సొల్లు కబుర్లు చెబుతున్నారని మాజీ మంత్రి, వైకాంగ్రెస్ కీలక స్పోక్స్‌మెన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ప్రాణహని ఉంటే ఏనాడైనా పోలీసులకు పవన్ చెప్పాడా?అన్నారు.ఆయనకు చంద్రబాబు వల్లే ప్రాణహని ఉందని ఉన్నారు.ఈ విషయంలో పవన్ జాగ్రత్త పడాలన్నారు.పవన్ తమ పార్టీకి ఎటువంటి పరిస్థితుల్లో పోటీ కాదని,కాలేదన్నారు. పవన్ సినిమాల్లో తప్ప బయట ఎవడిని కొట్టలేడని దుయ్యబట్టారు.తన దగ్గర పనిచేసే సిబ్బందిని తప్ప ఎవడ్ని కొట్టలేడన్నారు.పవన్ కల్యాణ్ వారాహి యాత్రలో చేసున్న కొన్ని వ్యాఖ్యలపై పేర్నినాని స్పందించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ 14 ఏళ్ళ చంద్రబాబు అరాచక పాలనను ప్రశ్నించాడా ?, చంద్రబాబుని ఏ నాడైనా కొట్టాడా? అని నిలదీసారు. నారా లోకేష్ అవినీతి పరుడని గతంలో పవన్ కల్యాణ్ ఆరోపించిన విషయాన్ని మరిచిపోయాడా అన్నారు.లోకేష్‌ను గుడ్డలిప్పి కొట్టగలిగాడా? అన్నారు.పవన్‌ది రౌడీ మనస్తత్వం అన్నారు.అందుకే ఆ తరహాలోనే మాట్లాడుతున్నారన్నారు.చంద్రబాబుతో పొత్తు అనగానే పవన్ వెనకాల కాపులు తిరగం మానేశారన్నారు. కాపులను మోసం చేయడం కసం సీఎం అవుతానని పవన్ అంటున్నాడన్నారు.ఎన్నికల ముందు చంద్రబాబుతో పవన్ కలిసిపోవడం ఖాయం అన్నారు.సీఎం జగన్‌ను ఎదుర్కోవడం పవన్ కల్యాణ్ వల్లకాదన్నారు.సీఎం జగన్ ఎన్నికల సమయంలో,పాదయాత్రలో చేయగలిగిన వాగ్దానాలు ఇచ్చారన్నారు.వాటినే అమలు చేసారన్నారు.98శాతం వాగ్దానాలను అమలు చేసారు,మిగిలినవి చేస్తారు.ప్రజా సంక్షేమ ఆకాంక్ష సీఎం జగన్‌దన్నారు. సంక్షేమ పథకాలు జరుగకుండా ఆపేయలన్నది పవన్ ఆయన దత్త తండ్రి చంద్రబాబుదన్నారు. ప్రతి ఎన్నికల సందర్భంలో అనేక వాగ్దానాలు చంద్రబాబు చేసాడన్నారు.అమలు చేయకుండా ఏకంగా ఎన్నికల ప్రణాళికలనే మాయం చేసాడన్నారు.జనాన్ని రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలనుకుంటే పవన్,చంద్రబాబు భవిష్యత్తులో రాజకీయాల్లోనే లేకుండానే పోతారన్నారు.సీఎం జగన్ ప్రజలను నమ్ముకున్నారన్నారు.జనం జగన్ విశ్వసిస్తున్నారు.జనమే జగన్ బలమన్నారు.

# ధార్మిక కార్యక్రమాలకు పెద్ద పీట

## ముచ్చివోలు రామాలయ అభివృద్ధికి సిఎం కోటి మంజూరు - ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ - ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని రాజుల కాలం నాటి ఆలయాల మహర్దశకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద సంప్రదాయ బద్ధంగా ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న 'శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల' గోడపత్రికల ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి,ఆర్‌జెసి కెవి సాగర్‌బాబు పర్యవేక్షించారు.



ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్లు గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ,చైర్మెన్,ఇఓ

**అనుబంధ ఆలయాలకు మహర్దశ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టుపక్కల అనుబంధ ఆలయాలున్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామంలో నీలకంఠేశ్వరస్వామి,తొండమనాడులో టిటిడి సారధ్యంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వరస్వామి ఆలయం, బొక్కసం పాళెంలోనూ,ఏర్పేడుమండలంలో గుడిమల్లం ఆలయాలు ఉన్నాయన్నారు.ఇవి కాకుండా చిన్న ఆలయాలు ఉన్నాయన్నారు. వీటి అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ఇప్పటికే నాలుగు ఆలయాల అభివృద్ధి పూర్తి చేసి కుంబాభిషేకానికి సిద్ధం చేసినట్లు వివరించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు గ్రామంలో సీతారామస్వామి సమేత ఆలయ నిర్మాణానికి రూ,కోటి నిధులు మంజూరు చేయటం ఆయనకు ఈ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టికి నిదర్శనం అన్నారు.ఇలా చిన్న, అనుబంధ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఇక పురాతనమైన రాజుల కాలం నాటి శిధిలావస్థకు చేరుకున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ, పునర్నిర్మాణాన్ని రూ.6కోట్లతో చేపట్టామన్నారు. ఆలయాల అభివృద్ధి అంతా వైయస్ఆర్ సిపి హయాంలోనే జరుగుతుందని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అన్నారు.

**గోడపత్రికల అవిష్కరణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో 15రోజులుగా భారత పఠనం జరుగుతుందని ఈ నెల 23 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా స్థానిక సంప్రదాయం మేరకు ప్రచారానికి గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎంఎల్ఏకు వివరించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.ఈ ఏడాది అగ్నిగుండంలో ప్రవేశించే భక్తులకు కంకణాలు ఉచితంగా అందించుటకు నిర్ణయించామన్నారు.ఈకార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్‌గురుకుల్,పౌరోహితులు అర్ధగిరి,ధర్మకర్తల మండలి సభ్యులు సుమతి,కొండూరు సునీత,జయశ్యామ్,మున్నారాయల్ తదితరులు పాల్గొన్నారు.

# వానలు కురవాలి - పంటలు పండాలి

## రాష్ట్రం సుభిక్షం కావాలంటూ మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది.ఆలయంలో వెలసిన మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద స్వామికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు, అలంకారాలునిర్వహించారు. వానలు సమృద్ధిగా కురవాలని,చుట్టుపక్కల పంటలు బాగా పండించాలని సమాజం సుభిక్షం చేయాలని కోరుతూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల



నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.

# పాతరాళ్లు నాణ్యత ప్రమాణాలుంటేనే వాడాలి: దేవాదాయశాఖ స్థపతి



ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న స్థపతి పరమేశ్వరప్ప

**శ్రీకాళహస్తి,జూన్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం కాలం చెల్లటంతో ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో ధర్మకర్తల మండలి రూ.6కోట్లతో పునర్నిర్మాణం చేపట్టారు.ఈ పనులను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని పనులు ప్రారంభించారు.ఈ పనులను సోమవారం రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించారు. ఆయనతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నారు.ఆలయ పనులను పరిశీలించిన స్తపతి పరమేశ్వరప్ప మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విభాగానికి సూచనలిస్తూ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం కనీసం వెయ్యి సంవత్సరాల మనుగడ ఉండేలా ప్రాచీన డిజైన్‌లో ఆలయ పునర్నిర్మాణం జరగాలని ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు.ప్రస్తుతం పునాదులనిర్మాణం జరుగుతుంది. ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన అడుగడుగునా రాతిని పరిశీలించారు. పాత రాతి పరిస్థితి అలాగే కొత్తగా కుప్పం నుంచి తెప్పించిన రాతిని పరిశీలించారు. రాతి నిర్మాణం ఎంతో ముఖ్యమైనదని దానిని కూర్పు చేయటంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అంతేకాక పనులు జరిగే సమయంలో ఆలయ స్థపతి పర్యవేక్షణ ఎంతో ముఖ్యమన్నారు. పురాతన కాలంలో ఇక్కడ పరిపాలించిన రాజులు ఆలయాన్ని నిర్మించారు. ప్రస్తుతం అన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ నిర్మాణం జరగాలని సూచించారు. ఏ చిన్న పొరబాటు కకూడా లేకుండా చేయాలన్నారు. ఆలయ నిర్మాణంలో కొన్ని పాత రాళ్ళను వాడుతున్నట్లు గుర్తించిన స్తపతి పరమేశ్వరప్ప రాతి బండలను నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని వాడాలన్నారు.అంతేకాక ఆయా దశల్లో నిర్మాణానికి సంబందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయం రూ.30లక్షలతో జీర్ణోద్ధారణ చేస్తున్నారు. ఇక్కడ రాతి పనులు జరుగుతున్నాయి. శిల్పిపనులను సోమవారం శ్రీకాళహస్తికి వచ్చిన స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించారు.ఇక్కడ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయుటకు సూచించామన్నారు.దేవాదాయశాఖ పరిధిలో అవసరమైన చోట పనులు చేపడుతున్నామని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వర్షాకాలం రాకముందే లీకేజీల సమస్య పరిష్కారానికి సూచించామన్నారు.ఈ పరిశీలనలో ఆలయ ఇఇ నూకరత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ కిషోర్ కుమార్, ప్రతాప్, వపన్‌కుమార్, రాజేశ్వరి, శోభారాణి,సూర్య ప్రసాద్,బాలాజీ,ఆలయ సహాయ స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




మహిళలతో నారా లోకేష్

# రాష్ట్రంలో ప్రజల బాధలు తీరాలంటే బాబు సిఎం కావాలి

**రాపూరు(నెల్లూరు), జూన్19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు తీరాలంటే నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. యువగళం 131వ రోజు పాదయాత్రను సోమవారం రాపూరు మండలంలోని పెనుబర్తి గ్రామం నుండి అంజనేయపురం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓబులాయపల్లి, అకిలివలస గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ అకిలివలసలోని మాతమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి ఎస్సీ కాలనీలో గ్రామస్తులతో రచ్చబండ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లోకేష్‌తో మాట్లాడుతూ జగన్‌పాలనలో ఎస్సీల పింఛన్లుతొలగిస్తున్నారని, అమ్మఒడి సరిగా ఇవ్వడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంటు రద్దు చేశారని, ఆటో డ్రైవర్‌లకు రూ.10 వేలు ఇచ్చి ఎనాల్టీల రూపంలో రూ.50వేలు దోచుకుంటున్నాడని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, తమ గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య ఉందని, తమకు రక్షిత నీరు అందించాలని కోరారు. దీంతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు లేవని, ఎమర్జెన్సీలో అంబులెన్స్ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నారా లోకేష్ మాట్లాడుతూ రాష్టంలో ప్రజలు పాలిచ్చే ఆవును వద్దనుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారన్నారు. రూ.200 ఉన్న ఫించన్‌ను రూ.2వేలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడదని తెలిపారు. జగన్ రూ3 వేలు ఇస్తానన్న ఫించన్ 4 సంవత్సరాలు గడచినా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఫించన్‌లు తొలగించడానికి జగన్ ఫ్లాన్ చేసినట్లు ఆయన ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించిన అన్ని ఫించన్‌లు తిరిగి ఇస్తామని చెప్పారు. ఎన్నికల ముందు ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలో ఒక్కరికే అమ్మఒడి అన్నారని తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : మాజీ మంత్రి డా॥ చింతామోహన్

**కుప్పంరూరల్, జూన్ 19 ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలో రావడం ఖాయమని మాజీ కేంద్రమంత్రి డా॥ చింతామోహన్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి ఎప్పుడో రాష్ట్రానికి రాజధాని అయ్యేదని నీలంసంజీవరెడ్డి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడులు అడ్డుకున్నారని విమర్శించారు. తిరుపతి నగరంలో పేదలకు 7 వేల ఇళ్లు మంజూరు చేయించానన్నారు. దుగరాజపట్నం ఓడరేవును అడ్డుకున్నారన్నారు. బిజెపి, టిడిపి, వైసిపిలు రాష్ట్ర



అభివృద్ధిని అడ్డుకున్నాయని విమర్శలు చేశారు. 35 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు కుప్పానికి, 14 ఏళ్లుగా సిఎంగా చిత్తూరు జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ ఎలా వస్తుందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఫాదర్ అండ్ సన్ పార్టీగా మారిందని ఆరోపణలు చేశారు. ద్రవిడ వర్సిటీలో పిహెచ్‌డిలు అమ్ముకుంటున్నారని విమర్శలు చేశారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి పాలనలతో ప్రజలు విసిగిపోయారన్నారు. 2024లో అధికారంలో వచ్చాక కాపు ముఖ్యమంత్రి నియమితులవుతారని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో 15 రోజుల్లో డిసిసి అధ్యక్షుడ్ని నియమిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు రామచంద్ర, పళని, మురుగన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.177/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 17.06.2023
NTR జిల్లా, విజయవాడ డివిజనులో 1 పనిని చేపట్టుటకు అంచనా విలువ: రూ.20.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్స్ లభ్యత: 21.06.2023, ఉ.10.30 గం. నుండి 27.06.2023, మ.3.00 గం. వరకు. వివరాలను ఇ-మార్కెట్ www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స (పా) విభాగము, విజయవాడ
DIPR.No.9855/CL/Advt/1/1/2022-23, తేది: 19.06.2023

# లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్ ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని ఝాన్సీ రోడ్‌లో గల లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్‌ను కోరుట్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్, ప్రముఖ వైద్యులు దిలీప్‌రావులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల మీద ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటల ద్వారా, అత్యాధునిక వసతులతో పిల్లలకు విద్యను అందించడానికి ముందుకు వచ్చిన లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. కరోనా కాలంలో పిల్లల్లో చాలా మార్పులు తీసుకువచ్చిందని, ఇలాంటి సమయంలో పిల్లలకు వారిపై మానసిక ఒత్తిడి కలగకుండా ప్లే స్కూల్ మెథడ్ ద్వారా పిల్లలకు విద్య నేర్పడం చాలా శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, తుమ్మనపల్లి చంద్రప్రకాష్, పాఠశాల ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎస్సైగా కిరణ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో ఎస్సైగా పనిచేసిన సతీష్ బదిలీపై పెగడపల్లికి వెళ్లాడు. ధర్మపురి మండల కేంద్రం నుండి బదిలీపై కోరుట్లకు వచ్చిన కిరణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహ కరించా లన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలతో కుమ్మకైన డీఈఓపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోరుట్ల నగర వ్యాప్తంగా కొన్ని పాఠశాలలు నడుస్తున్నాయని, ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలతో కుమ్మకైన డీఈఓపై చర్యలు తీసుకోవాని ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మాడవేని సునీల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద వారిని ఇబ్బంది పెడుతున్నారని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘించి పాఠశాలల్లో పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. పాఠశాలలపై చర్యలు తీసుకొని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార ్యక్రమంలో నాయకులు మాసం వినయ్, శివ, సంజయ్, అభిరామ్, సూరజ్, పవన్, నాగచైతన్య, శశాంక్, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలందరికి ఆర్థిక సహాయం వర్తింపజేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సబ్బండ వర్గాల త్యాగ ఫలితమే తెలంగాణయని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలందరికీ ఆర్థిక సహాయం వర్తింపజేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. పట్టణంలోని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ వర్గీకరణలో కొందరికే కాకుండా బీసీ సామాజిక వర్గానికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అందరికీ అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎస్సై సతీష్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలో ఎస్సైగా సమర్థవంతంగా విధులు నిర్వహించి బదిలీపై పెగడపల్లికి వెళ్తున్న ఎస్సై చిర్ర సతీష్‌ను కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పెరమాండ్ల సత్యనారాయణలు ఘనంగా సన్మానించారు.



## బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో....

పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన సతీష్ బీఆర్ఎస్ యూత్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరాలను అదుపు చేసేందుకు కృషి చేస్తూ, శాంతి భద్రతల పరిరక్షించి, యువతకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు జాల వినోద్, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు, ప్రచార కార్యదర్శి చిత్తారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, నెహ్రూ కుటుంబాల త్యాగాలకు వారసత్వమే రాహుల్‌గాంధీ

కోరుట్ల, ప్రభాతవార్త



గాంధీ, నెహ్రూ కుటుంబాల త్యాగాలకు వారసత్వమే రాహుల్ గాంధీయని, భారత జాతి భవిష్యత్తు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ కోరుట్ల నియోకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు చేపట్టామన్నారు. ముందుగా బర్త్ డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి బాజన్న, కిసాన్ సెల్ అధ్య క్షుడు శ్రీరాముల అమరేందర్, నాయకులు మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, రంజిత్‌గుప్తా, మల్లేష్, మనోజ్ పాల్గొన్నారు.

# వర్షపు నీరు రాకుండా కాల్వ పూడికతీత పనులు

కోరుట్ల, ప్రభాతవార్త



గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో పట్టణంలోని 1, 7, 9, 10, 11వార్డులు వరద ముంపుకు గురౌతున్నాయి. ఈ యేడు వరద ముంపుకు గురికాకుండా మద్దుల చెరువులో నుండి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న కాలనీల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలకు ఎమె ్మల్యేవిద్యాసాగర్‌రావు ఆదేశాలతో మున్సిపల్ నుండి నిధులు కేటాయించారని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యాఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లు తెలిపారు. పట్టణంలోని కంచరకుంట వద్ద ఉన్న కాలువ మూసి వేయడతో వర్షపు నీరు నేరుగా మద్దుల చెరువులోకి రావడంతో ప్రవాహం ఎక్కువగా కావడంతో ఈ కాలనీలు ముంపుకు గురౌతున్న దృష్ట్యా, కంచరకుంట వద్ద మూసుకుపోయిన కాలువను 20రోజుల నుండి మున్సిపల్ ఆధ్వర్యంలో పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ డీఈఈ అభినయ్‌తో పాటూ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# తెలంగాణ హరితోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీలో తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వెంకటసాయినగర్‌లో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ ఎండి.అయాజ్, డిప్యూటీ డీఈఈ అభినయ్, టీపీఓ ప్రవీణ్‌కుమార్, ఏఈ లక్ష్మి, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో...



పట్టణంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై సతీష్‌కుమార్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా రెండేసి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంకు సుధాకర్ స్వర్ణ నంది అవార్డు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది మహోత్సవాల్లో భాగంగా శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి బీఎమ్ బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర్ ఆడిటోరియం హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మహోత్సవాలో్ల ముంబాయి ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు సంకు సుధాకర్ చేసిన సామాజిక సేవలను గుర్తించి మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా స్వర్ణనంది అవార్డు అందుకున్నారు. అనంతరం ప్రముఖ నాట్యాచారిని అంతర్జాతీయ నృత్య కళాదర్శకులు, నాట్య విజ్ఞాన్ రాధమోహన్ దంపతులను శ్రీశాంతి క్రిష్ణ సేవాసమితి బంగారు నంది పురస్కారంతో సత్కరించారు. ఈ కార ్యక్రమంలో రాజకీయ నాయకులు, సామాజిక సాహిత్యయవేత్తలు, కళాకారులు, శ్రీనాథ మహాకవి, కావూరి శ్రీనివాస్‌శర్మలు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపాలిటికీ "సెంట్రల్ మీడియన్ ప్లాంటేషన్ అవార్డు"

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో కార్య క్రమాల్లో భాగంగా నిర్వహించే పట్టణ ప్రగతి దినోత్సవాన్ని పురస్క రించుకొని పట్టణ ప్రగతి అవార్డులను ప్రభుత్వం ప్రక టించింది విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన "తెలంగాణ హరితోత్సవం"లో భాగంగా కోరుట్ల మున్సిపాలిటి "సెంట్రల్ మీడియన్ ప్లాంటేషన్" అవార్డును అటవీ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకిరణ్ చేతుల మీదుగా అవార్డును తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లావణ్య, కమీషనర్ అయాజ్‌లు సోమవారం అందుకున్నారు.

# సిటీలో యోగా అభివృద్ధి కోసం త్వరలో భవన నిర్మాణం

-'యోగా వైద్యం-ఆరోగ్యం' సదస్సులో తులసి రామచంద్రప్రభు

గ్రంథాలయ ఆవరణల్లో యోగా శిక్షణ యోచన: చైర్మన్ 'మందపాటి'

గుంటూరు, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిత్యయోగా సాధకులు, తులసి రామచంద్రప్రభు అధ్యక్షతన 'యోగా వైద్యం-ఆరోగ్యం' అంశంపై సోమవారం సెమినార్ నిర్వహించారు..గుంటూరులోని యోగా టీచర్స్ ఆధ్వర్యంలో ఇక్కడి అరండల్‌పేట అవోపా భవనంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు హాజరయ్యారు. అనంతరం శేషగిరిరావు మాట్లాడారు. గ్రంథాలయాల భవనాల ఆవరణలలో యోగా శిక్షణ ఇప్పించే యోచన ఉన్నట్టు తెలిపారు. తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ, వైద్యులు రోగాలను తగ్గిస్తారని, యోగా ఆరోగ్యాన్ని



ఇస్తుందన్నారు.. తన ఆరోగ్యానికి, అభివృద్ధికి యోగా ముఖ్యకారణమని తెలిపారు.. యోగా అభివృద్ధి కోసం తాను త్వరలో ఒక భవన నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. కాగా అంతకుముందు ఉదయం జరిగిన యోగాసన పోటీలకు నాగార్జునవర్సిటీ యోగా కోఆర్డినేటర్ రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో సిటీలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ బండ్లమూడి సూర్యనారాయణ, డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి,డాక్టర్ జె.నరేంద్రారెడ్డి, డాక్టర్ బి.రవిచంద్ర, డాక్టర్ యర్రా రాజేష్, డాక్టర్ కొండా మాణిక్యశ్వరరరావు, డాక్టర్ చంద్ర రాధిక, డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు, అవోపా అధ్యక్షుడు కెవి బ్రహ్మం, యోగా టీచర్లు పివిఎస్ లక్ష్మి, వై.అంకమరావు గురూజీ తదితరులు వైద్యం, యోగా అంశాలపై సూచనలు,సలహాలు అందించారు. అంతేకాకుండా యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపును ప్రధాని మోడీ తీసుకొచ్చారని ప్రశంసించారు. కార్యక్రమంలో అంకమ్మరావు గురూజీ, జుజ్జూరు శ్రీనివాసరావు గురూజీ, కోయ హరిహరప్రసాదరావు గురూజీ, ఆళ్ల రాజేశ్వరరావు గురూజీ, యోగా వెంకట్, గద్దె శివశంకరరావు, కొండారెడ్డి గురూజీ, గుంటూరు యోగా టీచర్స్, మరియు, బైసు మల్లికార్జునరావు, ఎల్వీఆర్ క్లబ్ ధ్యానులు బైరిశెట్టి మల్లికార్జునరావు, రాయల శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.

# 'కృత్రిమ మేథస్సు పరిజ్ఞాన సాంకేతికత' పుస్తకావిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్19,ప్రభాతవార్త: వర్సిటీలోని ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన అసిస్టెంట్‌లు ప్రొఫెసర్ డా॥భవనం నాగకిషోర్, డి.వి.ఎస్.ఆర్.కె. చైతన్యలు రచించిన 'బేసిక్స్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ' అనే పుస్తకాన్ని సోమవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఇంజనీరింగ్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ప్రయోజనకరంగా ఉండే పుస్తకాన్ని వర్సిటీ అధ్యాపకులు రాయడం అభినందనీయం అన్నారు. పుస్తక రచయిత నాగకిషోర్ మాట్లాడుతూ ఈరోజు వీసి రాజశేఖర్ ఆవిష్కరించిన పుస్తకం ఇంజనీరింగ్‌లోని అన్ని విభాగాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో కృత్రిమ మేథస్సుకు సంబంధించిన సాంకేతిక మరెన్నో రెట్లు అభివృద్ధి చెంది అని న్న రంగాలలో అగ్రపీఠాన్ని అధిరోహిస్తుందన్నారు. ఐదు అధ్యాయాలతో ఉన్నఈపుస్తకం కృత్రిమ మేథస్సు, సమస్యల పరిష్కార పద్దతులు, జ్ఞాన ప్రాతినిధ్యం, సాఫ్ట్‌వేర్ ఏజెంట్ , కృత్రిమ మేథస్సు అప్లికేషన్స్ రూపంలో స్పష్టంగా విశదీకరించిందన్నారు. మరో రచయిత చైతన్య మాట్లాడుతూ ఎస్ఐపిహెచ్ పబ్లికేషన్ సంస్థ ఈ పుస్తకాన్ని ముద్రించినట్లు పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణలు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం నాగకిషోర్ ఆన్‌లైన్ లైబ్రరీ ఈమమ్మీ డాట్ కో డాట్ ఇన్‌ను నిర్వహిస్తుండటం, పుస్తకాలు రాయడం గొప్పవిషయమన్నారు. వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్యులు కె. గంగాధర్, సి.హెచ్.స్వరూపరాణి, పి.సిద్దయ్య, ఇ.శ్రీనివాసరెడ్డి, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర బి.నాగరాజు, రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యోగాపై అపోహలు వీడాలి : వీసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యం, జూన్19,ప్రభాతవార్త: యోగాలో ఉప్ప అపోహలు వీడి ప్రతీఒక్కరు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం, శారీరక దృఢత్వం పొందవచ్చునని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని యోగా విభాగం ఆధ్వర్యంలో 9వ యోగా అంతర్జాతీయ




యోగా దినోత్సవంలో భాగంగా యోగా ఫర్ హెల్త్, ఫిట్‌నెస్. వెల్‌నెస్ అనే రెండు రోజుల కార్యశాలను వీసి ప్రారంభించారు. ఈ కార్యశాలకు కళాశాల ప్రిన్సిపాల్ జాన్సన్ అధ్యక్షత వహించారు. యోగా కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యనారాయణ యోగా కోర్సు వివరాలను వివరించారు.

# యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి



గుంటూరు కల్చరల్, జూన్ 19, ప్రభాతవార్త : యోగా శిక్షణా కార్యక్రమాలు, యోగా ప్రదర్శనలు,వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం చేయడం యోగావల్ల కలిగే ప్రయోజనాల గురించి చైతన్య కలిగించే కార్యక్రమాలు నిర్వహి స్తూ జూన్ 21న జరిగే అంతరా జతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అవగా హన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. .ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ శరీరాన్ని ,మనస్సుకు ఏకకాలంలో అదుపులో ఉంచుకొని ఏకాగ్రతను సాధించి,ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాపై ప్రతి ఒక్కరూ మక్కువ పెంచుకోవాలన్నారు. జూన్ 21న ప్రతిఒక్క యోగాగురువు యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో యోగాచార్యులు పి.కొండయ్య,తల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## హిమాలయ వెల్‌నెస్ నూతన ఆవిష్కరణ

విజయవాడ, జూన్ 19, ప్రభాతవార్త : హిమాలయ వెల్‌నెస్ కంపెనీ సహజ పదార్థాలతో కూడి చుండ్రు నియంత్రణకు కలబంద, జుట్టు రాలడాన్ని నియంత్రించడానికి భృంగరాజ షాంపులను సాచెట్ రూపంలో ప్రవేశపెట్టింది. ఇది సమర్ధవంతమైన జుట్టు సంరక్షణ పరిష్కారాలను అందించడానికి జాగ్రత్తగా ఎంపిక చేయబడతాయని సంస్థ పర్సనల్ కేర్ జిఎమ్ సుశీల్ గోస్వామి పేర్కొన్నారు.

# విజయవాడ వార్త



# సుస్థిర నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం

అమరాతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: సంస్థాగత నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, సమన్వయంతో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్, రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలతో విజయసాయిరెడ్డి సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటు, త్వరలో ప్రభుత్వం నిర్వహించనున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై ఈ టెలి కాన్ఫరెన్స్‌లో విజయసాయిరెడ్డి మాట్లాడారు.. పార్టీ సంస్థాగత నిర్మాణంలో అలసత్వం వహించరాదని,



సిఎం జగన్ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతుండటంతో పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగ కమిటీల నియామకాలను 15 రోజుల్లోగా పూర్తిచేయాలని కోరారు. జిల్లాస్థాయి నుంచి మండలస్థాయి పార్టీ కమిటీల ప్రతిపాదనలను పార్టీ కేంద్రకార్యాలయానికి పంపించటంలో జాప్యం జరుగుతోందని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, రీజనల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుని జూన్ 21వ తేదీలోగా పార్టీ అధ్యక్షుని ఆమోదం కోసం జిల్లా మండలస్థాయి కమిటీల ప్రతిపాదనలను పార్టీ కేంద్రకార్యాలయానికి పంపించాలని కోరారు. గత రెండు



-అందరితో సమన్వయం చేసుకోండి
-15 రోజుల్లో పార్టీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం
-ప్రభుత్వ సేవలను అందరికీ అందించటమే 'జగన్న సురక్ష' లక్ష్యం
-వైకాపా నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

వారాలుగా పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మొత్తం 17 పార్టీ విభాగాలకు సంబంధించిన రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులతో సమావేశాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సమావేశాల్లో విభాగాల తదుపరి కార్యాచరణ కమిటీల నియామకాలపై సమీక్షించటం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షించే క్రమంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల నుంచి సహకారం అందినపుడే పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను ప్రతిపాదించగలమని ఎక్కుశాతం మంది జోనల్ ఇన్‌చార్జిలు, విభాగ జిల్లా అధ్యక్షులు తమకు తెలియజేశారని అన్నారు. సమన్వయం చేసుకుని పార్టీ అనుబంధ కమిటీలను త్వరితగతిన

వివరాలు మెయిన్‌లో

## ఆంగ్లభాష బోధనలో నాణ్యతాప్రమాణాలను పెంపొందించుకోవాలి

--రాష్ట్ర కళాశాల విద్యా కమీషనర్ డాక్టర్ పోలా భాస్కర్



గుంటూరు కల్చరల్, జూన్ 19, ప్రభాతవార్త : ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు తమ బోధన నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థినులు ఆంగ్లభాషపై చక్కటి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలని రాష్ట్ర కళాశాల విద్యా కమీషనర్ డాక్టర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో రాష్ట్రస్థాయిలో ఆరు జోన్ల నోడల్ స్థాయి ఆంగ్ల అధ్యాపకులకు ఆరు రోజులపాటు జరిగే "ఆంగ్ల మాధ్యమంలో బోధన మరియు ఆంగ్ల భాషలో సామర్థ్యం" అంశంపై జరిగే శిక్షణ కార్యక్రమాని రాష్ట్ర కమీషనర్ భాస్కర్ ప్రారంభించారు. గ్లోబలీకరణ నేపథ్యంలో డిగ్రీ స్థాయిలో అన్ని సబ్జెక్టుల్లో ఆంగ్లంలో బోధించడం వలన విద్యార్థినుల భవిష్యత్తుకు పునాది వేయడం జరుగుతుందని వారి తదనంతర ఉద్యోగ జీవితంలో కూడా ఆంగ్ల భాషాజ్ఞానం సహాయపడుతుందని చెప్పారు.కళాశాల విద్యా రాష్ట్ర ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా 6జోన్ల ద్వారా 500మంది అధ్యాపకులు మూడవ బ్యాచ్ ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రమాజ్యోత న్న కుమారి,అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా దుర్మార్గాలను ప్రజలకు తెలియజేయాలి



గుంటూరు సిటీ, జూన్ 19, ప్రభాతవార్త : గుంటూరు తెదేపా రాష్ట్ర కార్యాలయంలో సోమవారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నేతృత్వంలో నిర్వహించిన టిడిపి నేతలు విస్తృతస్థాయి సమావేశంలో గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ పాల్గొన్నారు.రాబోయే ఎన్నికలకు టిడిపి నాయకులు ప్రజలను సిద్ధం చేయాలని చంద్రబాబు దిశ నిర్దేశం చేశారు.మహానాడు వేదిక ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళి వైసీపీ దుర్మార్గాలను ప్రజలకు తెలియజేయాలని చంద్రబాబు టిడిపి నాయకులను ఆదేశించారు .సమావేశం అనంతరం దేగల ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా పని చేయాల న్నారు.ప్రజల మద్దతుతో ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషిచేయాలని మహానాడు వేదిక ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు.టిడిపి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు వేయించాలని చంద్రబాబు తెలిపారన్నారు.మినీ మేనిఫెస్టో ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ఎంతోమేలు జరుగుతుందన్నారు.రాష్ట్ర సంపద పెంచాలన్నా,రాష్ట్ర ఖజానా నుంచి సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు పంచాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని దేగల తెలిపారు.అసమర్థ సీఎం జగన్‌రెడ్డి బాధ్యతారాహిత్యం వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువై అరాచకం రాజ్యమేలుతుందని ఆరోపించారు.రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అంతానికి ప్రజలందరూ కలసికట్టుగా వైసీపిని ఇంటికి సాగనంపాలన్నారు.

## లివ్ ఇట్ లార్డ్ క్యాంపైయిన్

విజయవాడ, జూన్ 19, ప్రభాతవార్త : కొత్త లివ్ ఇట్ లార్డ్ క్యాంపైన్ విడుదల చేయడంతో సీగ్రామ్స్ రాయల్ స్టాగ్ బ్రాండ్ ఒక మార్పు దిశలో ఈ ఏడాది మైలురాయికి సూచికగా విజయానికి మార్గాలను పునర్నిర్వచించే నేటి తరం జనరేషన్ లార్డ్ సూర్తి ప్రవర్తనకు ఈ క్యాంపైన్ రూపానిస్తుంది. కొత్త క్యాంపైన్‌లో బాలీవుడ్ పవర్ హౌస్, సూపర్‌స్టార్ రణవీర్ సింగ్ కనిపించి, "మాకు అంతా కావాలి మాకు ఈ రోజే కావాలి మేము జనరేషన్ లార్డ్" రాయల్ స్టాగ్స్ కొత్త సిద్దాంతాన్ని రణవీర్ చక్కగా చూపారు.

# యార్డుకు 53వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, జూన్ 19,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 53,233 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 50,453 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 13,351 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 24,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.11,000నుంచి 20,500 వరకు, 273 నంబర్ రకం రూ.11,000 నుంచి రూ.18,500 వరకు, 341 నంబర్ రకం రూ.9,500 నుంచి 24,000 వరకు, తేజ రకం రూ.9,500నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.9,000 నుంచి 24,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించినవారిని

# ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

చెరుకుపల్లి, జూన్ 19, ప్రభాతవార్తః రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వీటికి కారకులైన ఏ ఒక్కరినీ కూడా రానున్న కాలంలో వదిలిపెట్టే ప్రసక్తేలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. మండలంలోని ఉప్పాలవారిపాలెం గ్రామంలో



-సిఎం జగన్, మంత్రులు, ఎంపి 'మోపిదేవి' కుటుంబ సభ్యులకు ఇలాగే జరిగితే ఊరుకుంటారా ?
-బాపట్ల జిల్లా ఉప్పాలవారిపాలెంలో మృతుడు అమరనాథ్ కుటుంబానికి చంద్రబాబు పరామర్శ
-రూ.10లక్షల చెక్కు అందజేత

యువకుల చేతిలో హత్యకు గురైన ఉప్పాల అమరనాథ్ కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. ముందుగా అమరనాథ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి చదివే విద్యార్థి తన అక్కను వేధిస్తున్న యువకులను వేధించవద్దన్నందుకు నోట్లో కాగితాలు కుక్కి కాళ్ళుచేతులుకట్టేసి పెట్రోలు పోసి తగుల పెట్టటం అత్యంత దారుణమైన సంఘటన అని అన్నారు. నిందితులను ఏ మాత్రం ఉపేక్షించరాదని ప్రభుత్వం ఈ చర్యకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. మృతుని కుటుంబానికి పార్టీపరంగా ఎప్పుడూ అండగా ఉంటానని మృతుని తల్లి, సోదరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

**మృతుని కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత**

ఈ సందర్భంగా రూ.10లక్షల చెక్కును చంద్రబాబునాయుడు బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని అక్క హేమశ్రీ చదువుకున్నంతకాలం ఎంత చదువైనా తాను చదివిస్తానని సోదరుని హత్యకు కారకులైన ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడ్డవారికి తగిన బుద్ది చెప్పే విధంగా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన ముఖ్యమంత్రి జగన్‌కో, వైకాపా మంత్రులకు, ఎంపి మోపిదేవి వెంకటరమణారావు కుటుంబ సభ్యులకో జరిగితే ఊరుకునేవారా అని ఆయన ప్రశ్నించారు.

వివరాలు మెయిన్‌లో

# నత్తనడకన ఎంపి ఎఫ్‌సి గోదాముల నిర్మాణం

## నిధుల విడుదలలో జాప్యంపై రైతుల ఆక్షేపణ



ఎ కొండూరు, జూన్ 19, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు, పోలిశెట్టిపాడు గ్రామాల్లో కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎంపి ఎఫ్‌సి గోడౌన్‌ల నిర్మాణం నత్త నడకన నడుస్తుండటంతో ఆయా గ్రామాల రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ ఒక్కో గోడౌన్ నిర్మాణానికి రూ.35 లక్షలకు పైగా వ్యయంతో కంభంపాడు, పోలిశెట్టిపాడు గ్రామాల్లో రూ.70లక్షలతో నిర్మిస్తున్నారు. ఈ గోడౌన్‌ల నిర్మాణ గుత్తేదార్ నిర్లక్ష్య వైఖరి వల్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేయలేకపోయాడని, తిరువూరు మండలం గ్రామంలో కూడా ఈ గుత్తేదార్ ఈ గోడౌన్‌ల నిర్మాణం చేపట్టాడు. ఈ గుత్తేదార్ ఈ నిర్మాణ విషయంలో జాప్యంపై ప్రభాత"వార్త" వివరణ కోరగా ప్రభుత్వం నుండి నిధుల విడుదల జాప్యం వల్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయాయని అన్నారు. ఇకనైనా ఈ ఎ కొండూరు మండలం కంభంపాడు, పోలిశెట్టిపాడు తిరువూరు మండలంలో నిర్మాణంలో ఆగిపోయిన ఈ ఎంపిఎఫ్‌సి గోడౌన్‌ల నిర్మాణం పూర్తి చేసి తమ ఇబ్బందులు, అసౌకర్యాన్ని తొలగించాలని ఆయా గ్రామాల కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పరిధిలోని ఎ కొండూరు, తిరువూరు మండలాలకు చెందిన రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు గుత్తేదార్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జూలై 1న అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసు

ఎ కొండూరు, జూన్ 19, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో నుండి జులై 1న శనివారం సాయంత్రం 5 గంటలకు అరుణాచలం సూపర్ లగ్జరీ బస్ బయలుదేరుతుందని డిపో మేనేజర్ వేణు తెలిపారు. ఈ బస్ జులై 2న ఆదివారం ఉదయానికి కాణిపాకం చేసుకొని దర్శనానంతరం శ్రీపురం (గోల్డెన్ టెంపుల్) దర్శనం, ఆదివారం రాత్రి పౌర్ణమి సమయానికి అరుణాచల క్షేత్రం చేరుకొని గిరిప్రదక్షిణ, దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం జులై 3న సోమవారం నాడు కంచి, తిరుత్తణి దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తి దర్శనానంతరం జులై 4న తిరిగి తిరువూరు చేరుకుంటుందని డిపో మేనేజర్ వేణు సోమవారం మీడియాకు తెలిపారు. 2+2 పుష్‌బ్యాక్ సీట్లు కలిగి వున్న బస్ అప్ అండ్ డౌన్ టికెట్ ధర తిరువూరు నుండి రూ.2899, విజయవాడ నుండి రూ.2500గా నిర్ణయించారు. ఈ ప్రత్యేక బస్ సర్వీస్ నెంబర్ 95184. ఈ నెంబర్‌తో భక్త ప్రయాణీకులు తమ సీట్లను ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకోవాలని లేదా ఎపిఎస్‌ఆర్‌టిసి రిజర్వేషన్ కౌంటర్ నుండి టికెట్లు పొందవచ్చని, ఈ సదావకాశాన్ని భక్త ప్రయాణీకులు వినియోగించుకొని సంస్థ అభివృద్ధికి సహకరించవలసినదిగా తిరువూరు డిపో మేనేజర్ ఎ.వేణు కోరారు. వివరాల కొరకు సెల్9885661835 నెంబర్‌కు సంప్రదించాలని డిఎం వేణు కోరారు. వసతి, భోజన ఖర్చులు ఎవరికి వారే భరించుకోవాలని డిఎం వేణు తెలిపారు.

# నలుగురు హెడ్‌కానిస్టేబుల్స్‌కు ఏఎస్‌ఐలుగా పదోన్నతి

గుంటూరు క్రైమ్, జూన్ 19, ప్రభాతవార్త : మేడికొండూరు పోలీసే ్టషన్‌లో పనిచేస్తున్న శ్రీనివాసరాజు,లాలాపేట పోలీస్టేషన్‌లో పనిచేస్తున్న షేక్ ఎం.భాష,అరండల్‌పేట పోలీస్టేషన్‌లో పనిచేస్తున్న చంద్రమోహన్,తెనాలి టూ టౌన్ పోలీస్టేషన్‌లో పనిచేస్తున్న పి.శ్రీనివాసరావు లను సోమ వారం జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఏఎస్‌ఐలుగా పదోన్నతి కల్పించారు.ఈ సందర్భంగా నలుగురు హెడ్‌కానిస్టేబుల్స్ మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ప్రమోషన్ న జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ చొరవతో పదోన్నతి పొ ందడం ఎంతో ఆనందంగా ఉందని పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.





మెటుపల్లి వార్త

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్ / మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో ఏఐసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు జెట్టి లింగం



మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ఆదికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ఖచ్చితంగా ప్రధాని అవుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ముఖీమ్, రైతు నాయకుడు ఏనుగు జలంధర్, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు నరేష్, ఇబ్రహీంపట్నం మండలా యువజన అధ్యక్షుడు కోటగిరి చైతన్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొండ్ర అరుణ్, బొడ్ల ఆనంద్, కుంట శ్రీను, మహేష్, జ్ఞానేశ్వర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులుపాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ...**

ఏఐసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్



సభ్యుడు భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి రాంప్రసాద్, కంబ సురేష్, అందె మారుతి, నర్సయ్యలు పెషెంట్లకు సోమవారం పండ్లు పంపిణీ చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రధానిగా రాహుల్ గాంధీ పదవి బాధ్యతలు చేపట్టడం ఖాయమని తెలిపారు.

**కల్వకుంట్ల సుజిత్‌రావు ఆధ్వర్యంలో...**

టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు సూచన మేరకు పట్టణంలోని ఆయన నివాసంలో భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను కా ంగ్రెస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీటు ్ల పంపిణీ చేశారు. ఈ మేరకు కా ంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేశానికి, అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలన్నారు. పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గా కోసం కా ంగ్రెస్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలంతా ఏకమై రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయాలని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మత్స్య కార్మిక డైరెక్టర్ కల్లెడ గంగాధర్, ముద్దం ప్రశాంత్, గద్దల భరత్‌రాజ్, కోరె రాజ్‌కుమార్, చింటూ, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

**వెంపేట్ గ్రామంలో...**

మండలంలోని వెంపేట్ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోమవారం కేక్ కట్ చేసి సంబు రాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, పార్ల మెంట్ కో ఆర్డినేటర్ గోరు మంతుల ప్రవీణ్‌కుమార్,



యూత్ కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు అల్లూరి సురేంధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ముల రాజరెడ్డి, ఏలేటి రమేష్‌రెడ్డి, నల్ల శేకర్‌రెడ్డి, మారు రంజిత్, జెల్ల రాజమల్లయ్య, మగ్గిడి అభి, జెల్ల శ్రీనివాస్, బింగి సాయికిరణ్, మగ్గిడి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడిగా వల్లకొండ దీపక్

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడిగా వల్లకొండ దీపక్ ఎన్నిక య్యారు. సోమవారం మండల కేంద్రంలోని ధర్మారం వెంకటేశ్వరస్వామి ఫంక్షన్ హాల్‌లో మండలంలోని ఫోటోగ్రాఫర్స్ సమావేశమై ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యర్గ ఎన్నికలు నిర్వహించారు. కాగా ఇట్టి యూనియన్ అధ్యక్షుడిగా వల్లకొండ దీపక్, ఉపాధ్యక్షుడిగా క్యాతం వంశీకృష్ణ, సెక్రటరిగా దాసరి ప్రకాష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గంకు అభినందనలు తెలిపారు.

## హరితహారంతోనే పర్యావరణ పరిరక్షణ

### -మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

హరితహారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటాలని మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్నటువంటి హరితహారం కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో మెట్‌పల్లి సిఐ మొక్కలు నాటి నీరు పోశారు. ఈమేరకు మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్య నివారణకై ప్రజలంతా తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకొని భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలన్నారు. మొక్కల పెంపకంతోనే పరా ్యవరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎస్సైలు శ్యామ్‌రాజ్, మన్మధరావు, ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బస్సుల తనిఖీ

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని పలు పాఠశాలలు విద్యార్థులను తమ ఇళ్ళకు చేర్చే క్రమంలో రవాణా శాఖ అధికారులు బస్సులను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీలు నిర్వహించి బస్సుకు సరైన ధృవ పత్రాలు లేని రెండు స్కూల్ బస్సులకు, ఇతర ఆరు వాహనాలను రవాణా శాఖ అధికారుల సమక్షంలో పోలీసులు సీజ్ చేసి రూ.3లక్షల జరిమానా విధించారు. ఈ మేరకు ఆర్టీఒ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు వాహనంకు సంబంధించి సరైన ధృవ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఫిట్‌నెస్ లేని బస్సులను రోడ్డుపై నిలిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త.**



ఎఐసిసి మాజీ అధ్య క్షుడు, వాయినాడు ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ముత్తారం మండల కేంద్రంలో సోమ వారం ఘనంగా నిర్వ హించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నాడని అన్నారు. ఆనాడు యూపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ అని, నిర్భయ చట్టం కానీ మహిళా సాధికారత గానీ, ఆహార భద్రత గానీ, అనేక సంఏమ పథకాలకు రూపకల్పన చేసిన ఘనత రాహుల్ గాంధీదని అన్నారు. రాహుల్ గాంధీ దేవానికి ప్రధాని అయితేనే ఈ దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పెగడకుమార్, వార్డు సభ్యుడు ఆకోజు అశోక్, సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్, గుడి కొండాల్ రెడ్డి, ఎన్‌రెడ్డి జనార్ధన్, నరెడ్ల సదానందం తదితరులున్నారు.

## మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరితహారం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవర ణలో స్థానిక మున్సి పల్ కమీ షనర్ జగదీ శ్వర్‌గౌడ్ ఆదేశాల మేరకు సోమ వారం మున్సిపల్ సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బూరల చంద్రశేఖర్, హరితహారం ఇంచార్జి, ఇంగ్లీష్ సహాయ అచార్యుడు బిల్ల రాజేంధర్, తదితరులు కలిసి 50మొక్కలను నాటారు. ఈ సందర ్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలను నాటడం వల్ల అటవీ ప్రాంత విస్తీర్ణం బాగా పెరిగిందని గుర్తు చేశారు. హరితహారం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఒక యజ్ఞం వలె చేపట్టారాని గుర్తకు చేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల జూనియర్ అసిస్టెంట్ బాబు, భూలక్ష్మి, మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం జవాన్ గంగ నర్సయ్య, ఇతర కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో నేడు జగన్నాథ రథయాత్ర

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పట్టణంలో నేడు జగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్ నుంచి రథయాత్ర నేడు మధ్యాహ్నం 3గం.లకు ప్రారంభమై పాత బస్టాండ్ మీదుగా వెంకట్‌రెడ్డి గార్డెన్స్ వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం సాయంత్రం 7గం.లకు సంకీర్తన, ప్రవచనాలు, మహా హారతి, భోజన మహా ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి రథయాత్రకు భక్తులు ఆధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కుస్తాపూర్‌లో హరితహారం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీంధర్ మొక్కలను నాటారు. అలాగే హరితహారంలో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించగా విజేతగా నిలిచిన తలారి సౌజన్యను ఘనంగా సన్మానించారు. అనంతరం నర్సరీలోని మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్ర ్యక్రమంలో తహసీల్దార్ తోట రవీంధర్, ఎఎన్ఎం భాగ్య, ఉపసర్పంచ్, కార్యదర్శి, అంగన్‌వాడీలు ఆశాలు, ఐకెపిలు, పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి

### - కెవికె సాయిల్ సైంటిస్ట్ డాక్టర్ పిల్లి కిరణ్

**ముత్తారం, ప్రభాతవార్త.**



రైతులు భూసార పరీక్షలు చేయించు కోవా లని రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం సాయిల్ సైంటిస్ట్ డాక్టర్ పిల్లి కిరణ్ ఒక ప్రకట నలో పేర్కొన్నారు. రైతులు రైతు పేరు, సర్వే నెంబర్, గ్రామం, మండ లం వివరాలు, కావాల్సిన పరీక్ష పేరు, ఇంత ముందుకు వేసిన పంట, వాడిన ఎరువులు, వేయబోయే పంట వివరాలు రాసి, మట్టి నమూనాతో పాటు సంచిలో కృషి విజ్ఞాన కేంద్రానికి పంపాలని వివరించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా 8001904016 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

# పారదర్శకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు

**గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే**



**కారంపూడి, జూన్ 19 ప్రభాతవార్త:** కులం, మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పాదర్శకంగా అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన కారంపూడిలో నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేనయ పీఆర్కే పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నవరత్నాలు అందిరికీ అందించాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, మండల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, చీతిరాల వెంకటకోటేశ్వరరావు, గుండా శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి ఎంఈవో 2 గా రవికుమార్



**కారంపూడి, జూన్ 19 ప్రభాతవార్త:** కారంపూడి ఎంఈవో 2 గా రవికుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నూజెండ్ల మండలం కంభంపాడు జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయన్ను అభినందించారు.

# వైభవంగా షిర్డీ సాయినాథుని ఆలయ వార్షికోత్సవం

**కారంపూడి, జూన్ 19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడి దేవాలయ సెంటర్లో వేంచేసియున్న షిర్డీ సాయినాథుని ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు సాయి చాలీసా, విష్ణు సహస్ర నామ పారాయణం, నక్షత్ర మాలిక పారాయణం జరిపారు. సాయినాథుని పల్లకిని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు దిలీప్‌కుమార్ ఆచార్యుల, పెద జమాల్ సైదేశ్వరరావు, ఆతుకూరి చిన సుబ్బయ్య, పోలూరి ఉమామహేశ్వరరావు, ఆతుకూరి చిన సుబ్బయ్య, సీతయ్య, ఆంజనేయులు, వెంకటలక్ష్మి, అనంతలక్ష్మి, మల్లీశ్వరి, నాగేశ్వరి, నారాయణమ్మ, వేదవల్లి, అరుణ, మిరియాల గురవారెడ్డి, యేచూరి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

**విజయపురిసౌత్, జూన్ 19 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ స్థానిక సాగర్ క్యాంప్ పాఠశాల నందు జగనన్న విద్య కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి విద్యార్థినీ విద్యార్థుల ప్రయోజనాలకు పెద్దపీట వేశారన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటుగా



విద్యార్థుల విద్యా అవసరాలు తీర్చే జగనన్న విద్యా కానుక పథకం విద్యార్థులకు కలిసొచ్చిన అదృష్టమన్నారు. జగన్ మామయ్యగా కీర్తించబడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులందరూ చక్కని ప్రతిభతో విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న అనేక కార్యక్రమాల గురించి నాడు -నేడు, అమ్మఒడి, డిజిటల్ క్లాస్ రూమ్స్, వసతి దీవెన వివిధ అంశాలపై తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ బీర్నిడి రమేష్, క్యాంప్-1 పాఠశాల ఛైర్మన్ షేక్.జిలానీ, ఉపాధ్యాయులు నారాయణ, మౌలాలి, జోత్స్న, రాజకుమారి, అశ్విని, వెన్నెల, అనూష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ అభివృద్ధి వైపే జగన్‌మోహన్‌రెడ్డి చూపు



**విజయపురిసౌత్, జూన్ 19 ప్రభాతవార్త :** మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం కొప్పునూరు గ్రామ పంచాయితీ హస్నాబాద్ తండా గ్రామంలో వై.యస్.ఆర్.జలకళ పథకం ద్వారా రైతు పొలం బోర్లకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ పల్నాడు ప్రాంతంలో వైఎస్సార్ జలకళ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకి ఉచిత సాగునీరు, బోరు, విద్యుత్, మోటారు పంపిణీ చేస్తారని తెలియజేశారు. వైఎస్సార్ జలకళ ద్వారా 2.50 ఎకరాల నుంచి 5 ఎకరాల లోపు రైతులు ఈ పథకానికి అర్హులన్నారు. రైతు సంక్షేమ అభివృద్ధి వైపే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వైఎస్సార్ జలకళ పథకం నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మల్లుస్వామి, ఉప ఎంపిపి పోతిరెడ్డి సుజాత కోటిరెడ్డి, గోగిరెడ్డి వెంకటేశ్వరమ్మ, వెంకటేశ్వరరెడ్డి, నోముల కృష్ణ, వీరారెడ్డి, శ్రీను నాయక్, బూడిద సైదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేయాలి : టిడిపి

**నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త :** టిడ్కో లబ్దిదారులకు న్యాయం చేయాలని టిడిపి నాయకులు పులిమి రామిరెడ్డి కోరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమంలో సోమవారం లబ్దిదారులతో కలిసి రామిరెడ్డి జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాల లబ్దిదారుల ఎంపికను పదేపదే మారుస్తున్నారని తెలిపారు. లబ్దిదారుల్లో ఎవరైనా చనిపోతే కుటుంబసభ్యులకు ఆ ఇంటిని కేటాయించడం లేదన్నారు. అధికారపార్టీ నాయకులు టిడ్కో ఇళ్ళను అక్రమ సంపాదన కోసం వాడుకుంటున్నారని ఈ సందర్భంగా విమర్శించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారికే ఇళ్ళు ఇవ్వాలని ఈ సందర్భంగా పులిమి రామిరెడ్డి కోరారు.

# భాష్యం ప్రవీణ్, నారా ఫౌండేషన్ సహకారంతో తోపుడు బండ్లు పంపిణీ

**యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త :**
యడ్లపాడు గ్రామంలో భాష్యం ప్రవీణ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత భాష్యం ప్రవీణ్ అర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ అధ్వర్యంలో సోమవారం చిరువ్యాపారులకు పది తోపుడు బండ్లు




మరియు రెండు టిఫిన్ బండ్లను అందజేసారు. చిరువ్యాపారులకు అండగా ఫౌండేషన్ సేవలను అందజేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి ప్రెసిడెంట్ జరుగుల అంజేశ్వరరావు, మాజీ జెడ్‌పీటీసి గోనుగుంట్ల జయలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పారా హరిబాబు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు పోపూరి రాఘవయ్య, మాజీ ఎంపీపీ కాటా శ్రీధర్, నాదెండ్ల టిడిపి పార్టీ సీనియర్ నాయకులు దగ్గుమల్లి కోటేశ్వరరావు, జి శ్రీనివాసరావు, ఎన్ శ్రీరామూర్తి, కె శ్రీరాములు, జి శ్రీనివాసరావు, కుంటా సదాశివరావు, వి వాసు, ఎన్ యోహాను, కె సింగయ్య, ఎ గజేంద్ర, కె రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# ఎస్పీ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం

**నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన 82 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదుదారులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రవల్లిక సత్యం, ఎల్ఐసి ఏజెంట్ కొత్తూరి నాగేశ్వరరావులను ఎస్పీ అభినందించారు. జగనన్నకు



చెబుదాం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూపూడి గ్రామంలో కిరణ్మయి ట్రేడర్స్‌కు రూ.12 లక్షలకు, హైదరాబాద్‌కు చెందిన విద్వాన్ ట్రేడర్స్‌కు రూ.11 లక్షలకు మొక్కజొన్న పంపగా డబ్బులు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. అదే విధంగా రెంటచింతల గ్రామంలో పంచాయితీ రోడ్డులో మట్టి తోలుకునే వివాదాన్ని తెలియజేశారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, చంద్రశేఖర్, డిఎస్పీలు కె.వి.మహేష్, పల్లపు రాజు, యు.రవిచంద్ర పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్‌బిఐ ఏటిఎం

**నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఏటిఎంను సోమవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎస్‌బిఐ డీజీఎం దినేష్, జనరల్ మేనేజర్ రెహమాన్, ఆర్టీసీ డిపో మేనేజర్ వీరాస్వామి హాజరై ఏటిఎంను ప్రారంభించారు. ఆర్టీసీ ఆర్ఎం రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు, బస్టాండ్ సమీపంలోని ప్రజల సౌకర్యార్థం ఏటిఎంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన మిషన్‌లో ఏటిఎం కార్డు లేకుండా నగదును వేయవచ్చు, తీయవచ్చునన్నారు. అదే విధంగా ఎస్‌బిఐ కస్టమర్లు బ్యాంక్‌కు సంబంధించిన యాప్ ద్వారా నగదును సేకరించవచ్చున్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.వి.ఎన్.స్వామి, అసిస్టెంట్ మేనేజర్ కృష్ణమూర్తి, మాధవి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో బహిరంగ సభ

**నరసరావుపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత పల్నాడు బస్టాండ్‌లో బహిరంగ సభను జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. సభలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్, మాజీ ఎమ్మెల్యే మిట్టా పార్ధసారధి, నాయకులు పి.రవిశంకర్, గాజుల



వెంకయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వంశీకృష్ణ, రంగిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడి తప్పిందన్నారు. అభివృద్ధి లేదని అవినీతి పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తన పేరుతో అమలు చేస్తుందన్నారు. మరుగుదొడ్లు, మహిళలకు గ్యాస్, రైతులకు సబ్సిడీ ఎరువులు, పంటల భీమా, చిరు వ్యాపారులకు రుణాలు, జలజీవన్ మిషన్ ద్వారా కేంద్రం మంచినీటి కుళాయిలు అందిస్తుందని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్‌తో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు



**నకరికల్లు, జూన్ 19 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్‌తో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు లభిస్తాయని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 20వతేదీన టెక్‌బి ప్రవేశానికి ఏపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలో వ్రాత, మౌకిక పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలియజేశారు. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్‌ను పరీక్షకు హాజరయ్యేందుకు పూర్తి చేసుకొని సర్టిఫికెట్ల జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలన్నారు. వివరాలకు : 9866929567 నెంబర్‌తో పాటు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి ఎం.బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

# టిడిపి మినీ మేనిఫెస్టో ప్రచారం

**నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త :** మండలంలోని కేసానుపల్లి గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ మినీ మేనిఫెస్టోపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ నరసరావుపేటలో తెలుగుదేశంపార్టీ గెలుస్తుందని తెలిపారు. వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామన్నారు. ఓట్ల



తొలగింపు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐదు కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గ్యారంటీ అని తెలిపారు. వైకాపా అవినీతి, అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు. వైకాపా నాయకులు దాచుకున్న ప్రతి రూపాయిని వెనక్కి తీసుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేస్తామని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం అధికారపార్టీ కుట్రలు చేస్తుందన్నారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాలని, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు కోరారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, నల్లపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

# అమర్నాధ్‌కు న్యాయం చేయాలని టిడిపి శ్రేణుల నిరసన

**నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో పట్టణంలో అమర్నాధ్ అనే విద్యార్థి మృతికి న్యాయం చేయాలని ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకత్వం వహించిన డాక్టర్ అరవింద్‌బాబు



మాట్లాడారు. అక్రమ సంపాదన కోసం ప్రజలకు గంజాయిని అలవాటు చేశారని ఆరోపించారు. తమ సోదరిని అల్లరి చేయవద్దని చెప్పిన పదవ తరగతి విద్యార్థిని అమర్నాధ్‌పై పెట్రోల్ పోయడం దారుణమని తెలిపారు. ఈ సంఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్ళపై చర్యలు తీసుకోవాలి



**వినుకొండ, జూన్19, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేటు, కార్పొరేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యక్రమం వద్ద ధర్నా చేపట్టారు. సీపీఐఎంఎల్, సీపీఐ, జనసేన, ఎమ్మార్పీఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీ, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అధిక ఫీజులు వసూలు చేయడంతోపాటు పుస్తకాలు, యూనిఫాం తమ వద్దే కొనుగోలు చేయాలని విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రవేటు సూల్స్ యాజమాన్యం ఒత్తిళ్ళు చేయడం దుర్మార్గమైన చర్య అని వెంటన ఇటువంటి స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు.

# విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



**నూజెండ్ల, జూన్19, ప్రభాతవార్త:** మండలంలోని ములకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పీఎంసి ఛైర్మన్ సూరాబత్తిన అజిత వీరయ్యతోపాటు ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, వీరాస్వామి, పానకాల రెడ్డి, హారిక, విజయలక్ష్మి, రాజకుమారి, వకుళ, సుదర్శన్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వక్తలు ఆకాంక్షించారు.

# 29న కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన



**వినుకొండ, జూన్19, ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో కొండపై ఈ నెల 29వ తేది సాయంత్రం 6.30 గంటలకు ద్వితీయ అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు గురూజీ తెలిపారు. సోమవారం ఈ మేరకు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులతో హిమాలయ గురూజీ కొండపై అఖండ జ్యోతి ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో లోకకళ్యాణార్థం రెండవ సారి అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అఖండ జ్యోతిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

# గురజాల ఎంఈవో 2 గా సాంబశివరావు బాధ్యతలు స్వీకరణ



**గురజాల, జూన్ 19 ప్రభాతవార్త:** గురజాల మండల విద్యాశాఖాధికారి 2 గా మర్రిపాలెపు సాంబశివరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఈపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతపై ఇక్కడకు వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**గురజాల, జూన్ 19 ప్రభాతవార్త:** పిడుగుపాటుకు వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మాదుగులలో సోమవారం జరిగింది. మాదుగుల గ్రామానికి చెందిన బత్తుల రాజు (35) జీవాలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. జీవాలను గ్రామ శివారులోని పొలాల్లో మేపుతుండగా ఉరుములతో కూడి వర్షం పడింది. ఆ సమయంలో రాజుపై పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య రమాదేవి, ఇరువురు కుమారులు ఉన్నారు.

# దేశాభివృద్ధి రాహుల్‌గాంధీతోనే సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి**



**మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త:** దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పార్టీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. దేశానికి సరైన పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ సత్యనారాయణ, వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు, చిమటా వెంకటేశ్వర్లు, షకీర్ అలీ, గౌరీ ప్రసాద్, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# 50 పడకల భవన ప్రారంభోత్సవానికి తరలిరండి

**ఎమ్మెల్యే పీఆర్కే**



**మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మించిన 50 పడకల భవన ప్రారంభోత్సవానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ భవనాన్ని మంగళవారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి భారీ నీటి పారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ శివశంకర్ విచ్చేయనున్నట్లు చెప్పారు. అనంతరం వెల్దుర్తి మండలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న వరికపూడిశెల ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.

# ప్రతి గడపకూ సంక్షేమం అందించిన ఘనత వైకాపాదే

**ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**

**మాచవరం, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గడపకూ సంక్షేమం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మోర్జంపాడులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమం కావాలంటే సీఎం జగన్ పక్షాన



నిలబడాలన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రసన్నాంజనేయ ఆలయం, గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమ్ములమ్మ లచ్చిరెడ్డి, జడ్పీటీసీ శివ యాదవ్, మండల కన్వీనర్ సింగరయ్య, జిలుగు వెంకటనరసింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

# 'చందమామ' బర్త్‌డే స్పెషల్‌గా 'భగవంత్ కేసరి' ఫస్ట్‌లుక్



నందమూరి బాలకృష్ణ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'భగవంత్ కేసరి' షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రధాన తారాగణంపై మేకర్స్ ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. ఈసినిమాలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. మేకర్స్ ఎప్పటికపుడు అప్‌డేట్స్‌తో ట్రీట్ ఇస్తున్నారు.. టైటిల్ విడుదల చేసిన అనంతరం టీజర్‌తోపాటు కీలకపాత్రల్లో నటిస్తున్న శ్రీలీల ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. సోమవారం ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాజల్ అగర్వాల్ పుట్టినరోజుసందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో కాజల్ చీరలో హోమ్లీగా కన్పించింది.. సైకాలాజీ పుస్తకం చదువుతూ ఫోన్‌లో మాట్లాడుతూ, పెద్ద అద్దాలు ధరించింది ఉంది.. చిరునవ్వుతో కన్పించటం ఆకట్టుకుంది. ఈచిత్రంలో అర్జున్ రాంపాల్ విలన్‌పాత్రలో నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం విజయదశమి కానుకగా థియేట్లలో విడుదల కానుంది.

# 'సత్యభామ' టైటిల్ అనౌన్స్‌మెంట్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న కొత్త సినిమా 'సత్యభామ'..ఈచిత్రం టైటిల్‌ను తాజాగా ప్రకటించారు.. ఈచిత్రన్ని ఆరమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాస రావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు.. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. అఖిల్ డేగల దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో చిత్రం టైటిల్,ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ప్రముఖ దర్శఖుడు శేఖర్ కమ్ముల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మాత శ్రీనివాసరావు మాట్లా



డుతూ, ఇవాళ మా సంస్థను ప్రారంభించుకోవటం సంతోషంగా ఉంద్నారు. అరమ్ అంటే బంగారం అని అర్ధమని, ఈచిత్రంతో పాటు మా సంస్థలో రాబోయే చిత్రాలన్నీ బంగారంలా ఉంటాయన్నారు.. సత్యభామ గ్లింప్స్‌కు ఇప్పటికీ మంచి స్పందన వస్తోందన్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, లీడర్ సినిమాకు నా దగ్గర శశికిరణ్ పనిచేశాడని, తను దర్శకుడిగా మారి రెండు చిత్రాలను రూపొందించాడని అన్నారు. మగధీర లో మిత్రవిందగా కాజల్ ఎప్పటికీ మనకు గుర్తుంటుందని అన్నారు.. ఇపుడూ అంతే అందంగా ఉందని. పెళ్లయినా నాయికలు తమ కెరీర్ కొనసాగించాలి అనేందుకు కాజల్ నిదర్శనం అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరోయిన్ కాజల్‌అగర్వాల్ మాట్లాడుతూ, తెలుగు సినిమా నాకు పుట్టినిల్లు లాంటిదని అన్నారు. టాలీవుడ్‌లో మళ్లీనటిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. శేఖర్ కమ్ముల గారి సినిమాల్లో హీరోయిన్‌సను ఎంతో పవర్‌ఫుల్‌గా చూపిస్తారని, ఆయన సినిమాలను ఇష్టపడతానని అన్నారు. నా పుట్టినరోజున మా టీం ఫస్ట్‌గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. మీరు ఇచ్చే ప్రోత్సాహంతో ఎప్పటికీ గుర్తుండే ఒక మంచిసినిమాను అందిస్తామని అన్నారు.

# 'అన్నపూర్ణ ఫొటోస్టూడియో'



టైటిల్, కాన్సెప్ట్‌తో పాటు లిరికల్ పాటలతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచిన చిత్రం 'అన్న పూర్ణ ఫొటోస్టూడియో'.. జూలై 21న విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసినిమా విడుదల తేదీని తాజాగా యూనిట్ ప్రకటించింది.. చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన ఈచిత్రంలో మహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర పాత్రల్లో నటించారు ఈచిత్రాన్ని బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్.గంగినేని నిర్మిస్తున్నారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు.. ఈసందర్భంగా యష్.గంగినేని మాట్లాడారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమన్నారు.. పీరియాడిక్ సినిమాగా ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా తీర్చిదిద్దారని తెలిపారు. 80వ దశకం నేపథ్యంలోసినిమా ఉంటుందని, మా సంస్థకు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుందన్నారు. జూలై 21న ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు.

# నాగశౌర్య మూవీ రిలీజ్‌కు రెడీ



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'.. ఈ చిత్రం ద్వారా పవన్ బాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. తాజాగా పవన్ సిహెచ్ స్కోర్ చేసిన కల కంటూ ..ఉంటే. పాటను విడుదల చేశారు.. శౌర్య, యుక్తి మధ్య ఉన్న అందమైన బంధాన్ని ఈ పాట చూపిస్తోంది.. పార్థక్ కల్యాణ్, వైష్, వోకల్స్ అద్భుతంగా ఉన్నాయి.. కృష్ణకాంత్ సాహిత్యం ఆకట్టుకుంది.. జూలై 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.






# గులాబీల మధ్య విరబూసిన అందం

ఒక్క కన్నుకొట్టే వీడియోతో పాపులర్ అయ్యింది మలయాళ బ్యూటీ ప్రియాప్రకాష్ వారియర్.. ఓవర్ నైట్‌స్టార్‌గా ఎదిగదింది.. అంతేకాదు సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌ను కూడ అమాం తంగా పెంచేసుకుంది. చిత్రసీమలో తనవంతు కృషిచేస్తూనే ఉంది.. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో మాత్రం ఈ భామ నిత్యం చలాకీగా ఉంటుంది.. ఎప్పటికపుడు కొత్త ఫోటోలను షేర్‌చేస్తూ అభిమానులతో టచ్‌లోనే ఉంటుంది.. తాజాగా తెలుగు రంగు డ్రెస్‌లో అదరగొట్టింది. పూలతోటలో దిగిన ఫొటోల్లో ఆమె చుట్టూ గులాబీల మధ్య ఓ విరబూసిన అందంలా కన్పిం చింది.. ఆమె క్యూట్ లుక్స్ యువతను ఆకట్టుకుంటున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే తెలుగులో రెండు చిత్రాల్లో నటించింది. నితిన్ సరసన 'చెక్' సినిమాలో మెప్పించింది.. యంగ్ హీరో తేజ సజ్జ తో 'ఇష్క్: నాట్ ఏ లవ్‌స్టోరీ'లో నటించింది..

**లెజండరీ ఫిల్మ్ మేకర్ మహేష్ భట్ సమర్పణలో ఆయన స్వీయ రచనలో రూపొందిన హారర్ మూవీ '1920'.. అవికాగోర్ ప్రధాన పాత్రపోషించిన ఈ చిత్రానికి కృష్ణభట్ దర్శకత్వం వహించారు. విక్రమ్ భట్ ప్రొడక్షన్‌పై రాకేష్ అనేజా. శ్వేతాంబరి భట్, డాక్టర్ రాజ్‌కిషోరన్ ఖవ్రే నిర్మించారు.. జూన్ 23న ఈచిత్రం తెలుగు విడుదల కానున్న నేపథ్యంలో అవికాగోర్ ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు.**



## నాగ్‌సార్ నుంచి పాన్‌వరల్డ్ స్టార్ కాంప్లిమెంట్ .. మర్చిపోలేనిది..

**1920లో బాలీవుడ్‌లో మెయిన్‌లీడ్‌గా పరిచయం కావటం ఎలా అన్పిస్తోంది?**

మహేష్‌భట్, విక్రమ్ భట్ లాంటి లెజండరీ ఫిల్మ్ మేకర్స్‌తో పనిచేయటం అనేది నా కల.. ఈ చిత్రంతో అది ఇంత త్వరగా రావటం నా అదృష్టం.. ఇది నాపై ఇంకా బాధ్యత పెంచింది.. ఈ చిత్రం కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశాను.. లుక్, అప్పిరియరెన్స్ ఇలా ప్రతి విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా.. మహేష్‌భట్‌గారు ఈ కథను అందించారు. ఒక యూనిక్ హారర్ సినిమా ఇది.. వారి నిర్మాణంలో వచ్చే ప్రతి సినిమా ఎంతో ప్రత్యేక మైంది.. ఈ చిత్రం కోసం చాలా ఎక్సయిటింగ్‌తో ఎదురుచూస్తున్నా.

**హారర్ సినిమాలో చేయటం ఎలా అన్పించింది?**

నాకు హారర్ సినిమాలు చూడటం ఇష్టమే.. భయ పడుతూ చూస్తాను (నవ్వుతూ). రాజాగారి గది హారర్ కామెడీ.. కానీ 1920 సీరియస్ హారర్ ఫిల్మ్.. ఇలాంటి హారర్ సినిమా చేయటం నాకు ఇదే తొలిసారి.. చాలా కొత్త అనుభూతి ఇది. ఈసినిమా తర్వాత కచ్చితంగా మరిన్ని హారర్ కథలకోసం సంప్రదిస్తారని భావిస్తున్నాను.

**మీ పాత్ర కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**

నేను నిజజీవితంలో ఎలా ఉంటాను.. ఎలా మాట్లాడతానో అలా ఉంటే సరిపోతుందని దర్శకురాలు చెప్పారు.. అయితే ఈసినిమా షూటింగ్ మాత్రం నాకు కొత్త అనుభవం ఇచ్చింది.. కొత్త టెక్నాలజీ వాడాం. దాని కోసం ఎక్కువగా ప్రిపేర్ కావాల్సి వచ్చింది. చాలా భాగం షూటింగ్ స్టూడియోస్‌లో జరిగింది. టెక్నికల్‌గా చాలా డిఫరెంట్ మూవీ ఇది..

**మహేష్‌భట్,విక్రమ్ భట్ గారితో పనిచేయటం ఎలా అన్పించింది?**

మహేష్‌భట్, విక్రమ్ భట్ గారు అద్భుతమైన వ్యక్తులు చిన్నా పెద్ద తేడా లేకుండా ఒక మనిషికి ఇవ్వాల్సిన గౌరవం, మర్యాద, ఆప్యాయత ఇస్తారు. కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. వారితో మాట్లాడుతున్నపుడు ఒక కుటుంబ సభ్యునితో మాట్లాడుతున్నట్టే ఉంటుంది.. నాగార్జునగారితో కూడ ఈ క్వాలిటీ చూశాను.. ఆ క్వాలిటీ వారి నుంచి కచ్చితంగా నేర్చుకోవాలి.

**నాగార్జున గారు ఈసినిమా ట్రైలర్ లాంచ్ చేయటం ఎలా అన్పించింది?**

నాగార్జునగారు నా మొదటి సినిమా నుంచి ఎంతో ప్రోత్సహిస్తున్నారు.. అయన నా లక్కీ చార్మ్... మొన్న నన్ను పాన్‌వరల్డ్ స్టార్ అని అన్నారు. ప్రేమ, ఆప్యాయతతో చెప్పిన మాట అది.. నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది..

**1920లో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఏంటి?**

ఈచిత్రం కథ, కాన్సెప్ట్ కొత్తగా ఉంటాయి.. ఇందులోకేవలం హారర్ కాకుండా ఫ్యామిలీ డ్రామా... ఎమోషన్ కూడ ఉంది.. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.

**కొత్తగా చేయనున్న ప్రాజెక్టులు?**

తెలుగులో కొన్నిన ప్రాజెక్టులు చేస్తున్నాను.. 'ఇందు' అనే వెబ్‌సిరీస్‌న త్వరలోనే వస్తుంది.. అలాగే ఆది సాయికుమార్‌తో 'అమరన్' మొదలుకానుంది.

# 'ఆదిపురుష్' రామకోటి ఉత్సవం

ప్రభాస్ శ్రీరాముడి పాత్రలో నటించిన ఇతిహాసిక చిత్రం 'ఆదిపురుష్'.. ఈసినిమాను దర్శకుడు ఓంరౌత్ రూపొందించారు. కృతిసనన్ సీతగా కన్పించింది.. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలుగు ప్రేక్షకుల వద్దకు తీసుకొచ్చారు. శుక్ర





వారం విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా అద్భుత విజయం సాధించింది. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో రాజయం, రఘురామ జయం పేరుతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా మాటల రచయిత భీమ్ శ్రీనివాస్, మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్‌రెడ్డి, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

# షార్ట్‌ఫిల్మ్స్ అవార్డుల ప్రదానం



వికెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ మీడియా సంయుక్తంగా షార్ట్‌ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ప్రసాద్‌ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు.. సినిమా ప్రముఖులతో ఈవేడుక కళకళలాడింది.. సీనియర్ నటులు, ఇండస్ట్రీ ప్రముఖులు మురళీ మోహన్, ప్రసన్నకుమార్, దామోదర ప్రసాద్, వల్లభనేని అనిల్ కుమార్, కెవిఎల్ నరసింహారావు, నటుడు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీనందన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రై.లి. ఎండి విజయలక్ష్మి ,సిఇఒ అంజన్ కుమార్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం, సన్మానాలు జరిగాయి.. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ, కొత్తవారిలో చాలా టాలెంట్ ఉంటుందని, దాన్ని బయటకు తీసుకురావటానికి తామె ప్పుడూ వారిని ప్రోత్సహించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సీనియర్ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ, షార్ట్ ఫిల్మ్స్ చాలా మంది యువత కొత్తవాల్లు వాళ్ల టాలెంట్స్‌ను నిరూపించుకోవటానికి తీస్తారని, వారికి ఇలా అవార్డులు ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. వికె రమేష్ ఇలాంటి వారిని ప్రోత్సహించటంలో ముందున్నారని అన్నారు. షార్ట్‌ఫిల్మ్‌కి ప్రైజ్ మనీ (ప్రథమ) 'తోడు' రూ,1,00,000, ద్వితీయ బహుమతి 'అంతరం'కు రూ,.50,000, తృతీయ 'టెన్త్‌క్లాస్ పాస్'కు రూ.25,000, బెస్ట్ యాంకర్ వివక్ష, బెస్ట్ యాక్సెస్ ప్లాసిక్ ప్రేమ, బెస్ట్ ఎడిటర్ 'మాన్న అల్కా హాలిక్, బెస్ట్ రైటర్స్-సంభవామి యుగేయుగే, బెస్ట్ డిఒపి ఎఫిల్మ్‌బై కు అందించారు.. కార్యక్ర మంలో అర్జున్‌రాజు, జూ.పవన్‌కల్యాణ్, మూసా ఆలీఖాన్, విష్ణురెడ్డి, వైజాగ్ బ్రాండ్ అంబాసిడర్ ప్రసన్నకుమార్, తుమ్మపల్లి రామసత్యనారాయణ పాల్గొన్నారు.

# సెన్సార్‌బోర్డు సూచనపై 'భారతీయన్స్' నిర్మాత ధ్వజం



భారతదేశం సార్వభౌమత్వానికి భంగం కల్గించేందుకు విఫలయత్నాలు చేస్తూ, అనునితర్యం హేయమైన కవ్వింపు చర్యలకు పాల్పడు తున్న చైనా దురహంకారానికి వ్యతిరేకంగా తెరకెక్కిన తమ భారతీ యన్స్ చిత్రానికి సెన్సార్ పరంగా కలుగుతున్న అసౌకర్యం కలుగుతోందని, ప్రవాస భారతీయుడు, ఆ చిత్రనిర్మాత డాక్టర్ శంకర్ నాయు డు అడుసుమిల్లి విస్మయం వ్యక్తం చేశారు.. మాతృదేశంపై తనకు గల అభిమానం, మమకారంతో లాభాపేక్ష లేకుండా ఎన్నో వ్యయ ప్రయాసల తో నిర్మించిన బహుభాషా చిత్రం భారతీయన్స్‌కు సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయటంలో జాప్యం జరుగుతోందని నిరసన వ్యక్తం చేశారు.. నీరోజ్ పుచ్ఛా, సోనమ్ టెండప్, సుభా రంజన్ హీరోలుగా, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడేన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన చిత్రం భారతీయన్స్ అన్నారు. భారత్ అమెరికన్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించారు.. దీన్‌రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కాగా మాజీ సైనికాధికారుల ప్రశంసలు పొందిన భారతీయన్స్ చిత్రంలోని చైనా పేరును, గల్వాన్ వ్యాలీ పేరును తొలగించాలని సెన్సార్ బోర్డు చేసి సూచనతో తాను విభేదిస్తున్నానని అన్నారు. ఈవిషయంలో తాను ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడబోనని పేర్కొన్నారు.

# 'ఎన్టీఆర్ మాకు దేవుడు'

ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా కలయిక ఫౌండేషన్ చైరమన్ చేరాల నారాయణ, ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ క్యారికేచర్ పోయెట్రీ అవార్డుల, సేవాపురస్కారాల ప్రదానం వేడుకను జింఖానా క్లబ్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి కె.పద్మనాభయ్య, నటకిరీటీ రాజేంద్రప్రసాద్, నిర్మాత అట్లూరి నారాయణరావు, భగీరథ, ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. గజల్ శ్రీనివాస్ ఈకార్యక్రమానికి




అధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు, భగీరథలక తమ కమిటీ ప్రచురించిన 'శకపురుషుడు', 'ఎన్టీఆర్ శాసన సభ ప్రసంగాలు', 'ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు' పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమలో కె.పద్మనాభయన, జీవన్‌లాల్, రాజేంద్రప్రసాద్, అట్లూరి నారాయణరావు తదితరులు ప్రసంగాల్లో ఎన్టీఆర్ జీవిత విశేషాలను, సాధించిన విజయాలను పేర్కొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి







- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు,ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి సత్వర పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 37 పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు.ప్రజావాణిలో స్వీకరించ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.దివ్యాంగురాలు వద్దకు వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడ పరిశీలించి సాద్యమైనంత త్వరగా పరిష్కర మార్గం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచడం సామాజిక బాధ్యత

- భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందిస్తాం
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ - పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చెట్లను పెంచడం సామాజిక బాధ్యత అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ హరితోత్సవంలో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,ఎస్పీ ఎగ్గడి భాస్కర్.హోమ్ గార్డు నుండిపై స్థాయి అధికారి వరకు తెలంగాణ హరితోత్సవం బాగస్వాములైన జిల్లా పోలీసులు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పరేట్ గ్రౌండ్‌లో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే బావితరాలకు మంచి కాలుష్యరహిత సమాజాన్ని అందిస్తామని,వివిధ ఫ్యాక్టరీల ద్వారా,మనుషుల ద్వారా వెలుబడే కార్బన్డైయాక్సైడ్ లను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ మనకు అందిస్తాయని,కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే హరితహారం అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించడానికి ఎంతో కృషి చేస్తున్నారని బడ్జెట్లో 10 శాతం నిధులను పర్యావరణ పరిరక్షణ కేటాయిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు.హరితోత్సవ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ సమాజానికి కాలుష్య రహిత వాతావరణం అందించడంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఇందుకోసం అందరూ మొక్కలు నాటాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్రమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.పోలీస్ శాఖ తరపున నర్సరీలను పెంచాలని సూచించడం జరిగిందని,అందులో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ తరపున మూడు నర్సరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో దాదాపుగా 6.5 శాతం అడవుల పెంపకాన్ని పెంపొందించుకోవడం జరిగిందని అన్నారు.చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకు కారణంగా ఈ రకమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ప్రకాష్, రవీంద్రకుమార్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ నరేష్,ఎస్బీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌రాజు,ఆర్ఐలు వామనమూర్తి, నవీన్, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## బంగారు భవిష్యత్తు కోసం మొక్కలు నాటుదాం - ఎమ్మెల్యే దాసరి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న హరితహారం తెలంగాణ రాష్ట్రం పచ్చదనముతో సశ్యసామలంగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ ఆడవు రాజు శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా హరితహారంలో లక్షలాది



మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కలకళలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కిందన్నారు. మొక్కలను నాటి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని,తద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామాల్లో అధికారుల నిర్ధారణ ప్రకారము పండ్లు,నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రతి నాలుగు అడుగులకు ఒక మొక్కను నాటే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. బంగారు తెలంగాణ కోసం నిరంతరం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,పిఏసీఎస్ చైర్మెన్ చదువు రామచంద్రారెడ్డి,ఎంపీడీవో రామ్మోహనచారి,ఏవో నాగార్జున గోవర్ధన్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,మాజీ మార్కెట్ చైర్మెన్ రామచంద్రారెడ్డి,ఎంపిటిసి సువర్ణ చంద్రు,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం,ఉపసర్పంచ్ సుధాటి కరుణాకర్‌రావు,గ్రామశాఖ అధ్యక్షుడు సారంగపాణి,మహిళా అధ్యక్షురాలు మానస,బిఆర్ఎస్ నాయకులు ఓడ్నాల శ్రీనివాస్,సబ్బని రాజమల్లు,కట్కూరి రంజిత్‌రెడ్డి, స్వరూప,లక్ష్మీ, కుమార్, రఘు, ధర్మల రవి,బూర్ల రవి,ఎండి ఫకీర్,గ్రామ పాలకవర్గ శాఖల అధికారులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు ,గ్రామస్థులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి

# గ్రీవెన్స్ డే కార్యక్రమం

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 27 ఫిర్యాదులను జిల్లా ఎస్పి స్వీకరించారు. బాదితులు గ్రీవెన్స్ డే సద్వినియెగం చేసుకోవాలని అన్నారు. ఉదయం 10గంటల నుండి 3 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరగుతుందని తెలిపారు.

## ప్రజా సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి

- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్




**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 26 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు,భార్య భర్తల మధ్య విభేదాలు,ఫైనాన్స్,గల్ఫ్‌కు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన సమస్యలపైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని,బాదితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## డిగ్రీ I,3,5 సెమిస్టర్ (సీబీసీఎస్-ఆర్I6-బ్యాక్లోగ్స్) పరీక్షలు జూన్ 27 నుండి ప్రారంభం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం(బిఎ, బికాం, బిఎస్సీ, బిబిఎ, బిఎఎల్) డిగ్రీ ఒకటవ, మూడవ, ఐదవ సెమిస్టర్ (ఆర్ –19, బ్యాక్లోగ్స్) పరీక్షలు జూన్ 27న ప్రారంభమవుతాయని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి.శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ, ఐదవ సెమిస్టర్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మూడవ సెమిస్టర్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల జరుగుతాయని తెలిపారు.

## చిగురుమామిడి విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో ఏఈగా ప్రకాషం



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రం విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో నూతన ఏఈగా మంథెని ప్రకాషం విధుల్లో చేరి బాధ్యతలు తీసుకున్నారు. వీరు పెద్దపల్లి జిల్లా నుండి బదిలీపై చిగురుమామిడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఇంచార్జీగా లక్కిరెడ్డి రాజిరెడ్డి కొనసాగిన నేపథ్యంలో రెండు సెక్షన్‌లు ఇందుర్తి, చిగురుమామిడి ఒక్కరే చూసుకోవడం వలన శాఖ పర ఇబ్బందులు నేటి నూతన ఏఈ నియామకంతో తీరిపోనున్నట్లు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది ఈ సందర్భంగా నూతన ఏఈకి స్వాగతం పలికారు.

# రాజన్న సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త :**
రాజన్న సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్‌కు కనువిప్పు కలగాలని వేములవాడ రాజన్న ఆలయంలో 8 కోడెలు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ హామీ ఇచ్చి 8 సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు రాజన్న ఆలయానికి ఒక్క రూపాయి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్‌కు కనువిప్పు కలిగి ఇచ్చిన హామీ నెరవేర్చాలని లేకుంటే మరో ఐదు మాసాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ వేములవాడకు వచ్చిన సందర్భంగా ముంపు గ్రామాల ప్రజలకు డబుల్ బెడ్‌రూంతో పాటు ఐదు లక్షల 4 వేలు ఇస్తామని హామీ నెరవేర్చలేదని వెంటనే వారికి ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వైఫల్యం వల్లనే దేవాలయం, వేములవాడ వెనుకబడ్డాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, అర్బన్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, కత్తి కనకయ్య, వనపట్ల ప్రభాకర్‌రెడ్డి, ఇటిక్యాల లింగయ్య, బోనాల రమేష్, పాత సత్యలక్ష్మి, నాగుల విష్ణు, దండుగుల తిరుపతి, తోట లహరి, చిలివేరి శ్రీనివాస్‌గౌడ్, లింగపల్లి కిరణ్, ఎర్రం ఆగయ్య, ఎర్రం సత్తయ్య, వంగ పర్శరాములు, వస్తాది కృష్ణ, మెండె రాజు, పల్లపు రాజేందర్, పోతుగంటి వెంకన్న, మర్రిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రుణాల దరఖాస్తుల కోసంకిక్కిరిసిన మీసేవా కేంద్రాలు

**చందుర్తి, ప్రభాతవార్త :**
బీసీలకు లక్ష రూపాయల రుణం ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో పెద్ద ఎత్తున మీసేవా కేంద్రాల వద్ద జనాలు కిక్కిరిసారు. బీసీ రుణాల కోసం గడువు తేదీ 2 నెల 20 చివరితేదీ కావడంతో చందుర్తి మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు సోమవారం చందుర్తి మండల కేంద్రానికి తరలిరావడంతో మీసేవా కేంద్రాల ముందు జనం తాడికి ఎక్కువైంది. అసలే



ఎండాకాలం, ఆపై సర్వర్ బీసీ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీసీ రుణం పొందేందుకు కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ అవసరం ఉండవడంతో బీసీ కులాల వారు మీసేవా ముందు క్యూలైన్లలో నిలబడ్డారు. బీసీ రుణానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఎక్కువ లేకపోవడంతో ఆ సైట్ కూడా మొరాయించింది. ఋణం ఇచ్చు సంగతి దేవుడెరుగు కానీ... ప్రజలు ఇబ్బందులు అంతా ఇంతా కాదు.. బీసీ రుణాల గడువును పొడగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వేములవాడ,ప్రభాతవార్త :**
ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజన్న ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోడెమొక్కును చెల్లించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు అవిశ్రాంతంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రజలకు భరోసాగా నిలిచిందన్నారు. ఈ యాత్రతో ప్రజావ్యతిరేక బీజేపీ, బీఆర్ఎస్ పాలకుల్లో వణుకు మొదలైందన్నారు. కర్ణాటక తరహా తెలంగాణలోను కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, పాత సత్యలక్ష్మి, తోట లహరి, నాగుల విష్ణు, నాగుల రాముగౌడ్,



లింగంపల్లి కిరణ్, వంగ పర్శరాం, మెండె రాజు, వస్తాది కృష్ణగౌడ్, మర్రిపల్లి రాజు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కా ంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేసి రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టే దిశగా కృషిచేయాలన్నారు. అలాగే మంత్రి కేటీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీలందరికీ బీసీ బంధును వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సిరిసిల్ల ప్రాంతంలో ఉన్న పేద పద్మశాలీలకు వెంటనే బీసీబంధు అందించాలన్నారు. మంత్రి కేటీఆర్ బతుకమ్మ చీరల ఆర్డర్లను నలుగురు బడా సేట్లకు అప్పజెప్పి వచ్చే ఎన్నికలకు ఆదాయ మార్గాన్ని ఏర్పరుచుకున్నారని ఆరోపించారు. బీసీలకు లక్ష రూపాయల పథకంలో పద్మశాలిలకు మొండిచేయి చూపారంటూ మండిపడ్డారు. బీసీలందరికీ సమన్యాయం చేయకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలగం ప్రవీణ్, మోర లక్ష్మీరాజం, లింగాల భూపతి, నేరెళ్ల నరసింగంగౌడ్, సామల గణేష్, పొన్నాల పర్శరాం, మునిగల రాజు, సుద్దాల శ్రీనివాస్, ఎడమల ప్రతాప్‌రెడ్డి, గుగ్గిళ్ళ భరత్, చిలుక శ్రీను, బండి పర్శరాం, ముక్క శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పసికందు మృతికి కారణమైన పిల్లల వైద్యున్ని భర్తరఫ్ చేయాలి



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ ఏరియా ఆసుపత్రిలో పసికందు మృతికి కారణమైన పిల్లల వైద్యున్ని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు పెంట కృష్ణ మహారాజ్ మాట్లాడుతూ పసికందు మృతి ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి, మంత్రి కేటిఆర్‌కు ఫిర్యాదు చేసినా సరైన సమాధానం రాలేదన్నారు. పాప చనిపోయి పదిరోజులైనా ఎలా చనిపోయిందని ఆసుపత్రి సూపరిండెంట్‌ను అడిగితే నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే పాప చనిపోయింది కాబట్టి వెంటనే వైద్యున్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ దవాఖానాల్లో డాక్టర్ల నిర్లక్ష్యం వలన జరుగుతున్న మరణాలని ఆపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని మంత్రి కేటిఆర్‌ను డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

**- ఎంపీపీ పడగల మానస**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ హరితోత్సవంలో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పడగల మానస మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిదో విడత హరితహారంలో మండల ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే ప్రతిఒక్కరూ ఖచ్చితంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మరింత ఉత్సాహంగా మొక్కలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు లచ్చాలు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల పరిషత్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి బాధాకరం

**- జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మందాటి రాజు యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా రాజు కుటుంబ సభ్యులను జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరల భాస్కర్ యాదవ్ సోమవారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు రోడు డప్రమాదంలో మృతిచెందడం బాధాకరమన్నారు. రాజు మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. అధైర్యపడవద్దని జిల్లా యాదవ సంఘం తరపున అండగా ఉంటామని రాజు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయన వెంట యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండ నర్సయ్య యాదవ్, మండల అధ్యక్షుడు మెండె శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు చిర్రం నాగరాజు, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## గాంధీభవన్‌లో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా జుబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యే విష్ణు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, నాయకులు హర్కర వేణుగోపాల్, నిరంజన్‌లు పాల్గొన్నారు. కాగా గోషామహల్ జాంబాగ్ డివిజన్‌లో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత ఎ.హనుమంతరావు కేక్ కట్ చేసి చిన్నపిల్లలకు తినిపించారు. అదేవిధంగా టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. దేశాన్ని ఐక్యం చేసిన ధీశాలి రాహుల్‌గాంధీ అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. నిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి భారతావనికి ఆశాజ్యోతి అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మోడీ పాలనలో అవినీతిపరులకు జైలు ఖాయం

### బండి సంజయ్‌పై మాజీ ఎంపి పొన్నం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: ఎన్‌వి సుభాష్

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: దేశంలోని మోడి పాలనలో అవినీతి పరులు జైలుకు వెళ్లడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

బండి సంజయ్‌కి ఎవరో హైప్ ఇవ్వాల్సిన అవసరం లేదని, బిజెపిలో ఎవరి ప్రాధాన్యత వారిదే అన్నారు. బండి సంజయ్ పాదయాత్రతలో బిఆర్ఎస్, దాని బి టీం కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ వీటికి ఒప్పందం జరిగిందనేది రహస్యమే అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కెసిఆర్ డబ్బులు పంచారన్నారు. కాంగ్రెస్‌లో గెలిచే ఎమ్మెల్యేలు చివరకు వెళ్లేది బిఆర్ఎస్‌కే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేస్తే, బిఆర్ఎస్‌కు ఓటేసినట్లే అన్నారు.

### యూనిఫామ్ సివిల్ కోడ్‌తో మరింత పటిష్టంగా దేశం: గూడూరు నారాయణరెడ్డి

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: ఆరోగ్యకరమైన, పటిష్టమైన ప్రజాస్వామ్యం కోసం భారతదేశానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సివిల్ కోడ్ అవసరం అని బిజెపి కార్యదర్శి నత్యులు గూడూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలు ఆవశ్యకతపై లా కమిషన్ చర్చను ప్రారంభించిందన్నారు. భారతదేశంలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చే వారందరూ యుసిసికి అనుకూలంగా ఉండాలన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాస్తవానికి యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించిన చట్టం చేయాలని భారత అంత్యున్నత న్యాయస్థానం పార్లమెంటు ఆదేశించిందని పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ లేకపోవడం వల్ల కేసులు త్వరగా పరిష్కరించడానికి, న్యాయాన్ని అందించడానికి సహాయం చేస్తుందన్నారు. భారతదేశంలో యునిఫాం సివిల్ కోడ్‌కు మద్దతు ఇవ్వడానికి బలమైన కారణం ఉందని, మతపరమైన విధేయతతో సంబంధం లేకుండా భారతీయులందరూ దీనికి మద్దతు ఇవ్వాలన్నారు.

## కాశీం, విమలక్క, సంధ్యపై ఉపా కేసులు ఎత్తివేయాలి

### కాలంచెల్లిన దేశద్రోహ చట్టాలను ఎత్తివేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ నేత కూనంనేని లేఖ

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యలపై పోలీసులు పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కాలం చెల్లిన దేశద్రోహ చట్టం ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపా కేసును ఎత్తివేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం లేఖ రాశారు. తాద్వాయి పరిధిలో ప్రొఫెసర్ హరగోపాల్ సహా పలువురిపై ఉపా(చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం) దేశ ద్రోహ కేసులను ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఉపసంహరించడం అభినందనీయమని కూనంనేని లేఖలో పేర్కొన్నారు.

పౌరసమాజం నుంచి వచ్చిన స్పందనను పరిగణనలోకి తీసుకొని స్వయంగా పరిశీలించి కేసు ఉపసంహరణకు చొరవ తీసుకోవడాన్ని స్వాగతించారు. అయితే తాద్వాయిలో 152 మందిపై ఉపా, దేశద్రోహం కేసులు పెట్టినప్పటికీ ప్రొఫెసర్ హరగోపాల్‌తో సహ అరుగురిపైనే కేసును ఉపసంహరించుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. కానీ ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యపై కేసులు ఉపసంహరించబడలేదని లేఖలో పేర్కొన్నారు. వీరంతా ప్రజా జీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ కాశీం తెలంగాణ ఉద్యమంలో తన ఉపన్యాసాలు, రచనలతో చైతన్యపరిచారని తెలిపారు. కాశీం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చి కష్టపడి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. కాబట్టి వారిపై ఉన్న ఉపా కేసులను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సిఎంకు రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా 22న సంచలనం సృష్టిద్దాం

- రేపటి యోగా డేను విజయవంతం చేయండి
- 27 నుంచి మేరా బూత్ సబ్ సే మజబూత్ కార్యక్రమాలు
- బిజెపి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్‌లో బండి సంజయ్

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్రంలోని కార్యకర్త మొదలు రాష్ట్ర నాయకత్వం వరకు ప్రతి ఒక్కరు తమతమ పోలింగ్ పరిధిలో సగటున వంద ఇండ్లకు వెళ్లి సంచలన సృష్టించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. పోలింగ్ బూతు అధ్యక్షులు, ఆపై నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. మంగళవారం శక్తి కేంద్రాల వారీగా సమావేశం నిర్వహించి, ఎవరెవరు ఏ ప్రాంతంలో తిరిగి ప్రజలను కలవాలనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఏ ఇంటికి వెళ్లినా ఆ ఇంటికి నరేంద్రమోడి పాలనా విజయాలు, ప్రజలకు చేసిన మేలుపై ప్రచురించిన కరపత్రాలను పంచడంతో పాటు 9090902024 నెంబర్‌కు డయల్ చేసి మిస్డ్ కాల్ ఇచ్చేలా చూడాలన్నారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పోలింగ్ బూతున శక్తివంతం చేయడమే లక్ష్యంగా మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ పేరుతో ఈనెల27 నుంచి జూలై 5వ తేది వరకు కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 27న కార్యకర్తలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రసంగిస్తారన్నారు. మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్‌లో భాగంగా పార్లమెంటుకు పది మంది చొప్పున తెలంగాణ నుంచి 170 మందిని ఎంపిక చేశామన్నారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు వెళ్లి, పోలింగ్ బూత్ కమిటీల బలోపేతంపై దృష్టిసారిస్తారన్నారు. తెలంగాణకు సైతం ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 900 మంది కార్యకర్తలు ఈ నెల 27న వస్తున్నారని, వీరంతా ఏడు రోజులు పాటు ప్రతి శక్తి కేంద్రంలో పర్యటించబోతున్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే పెన్షన్ విడుదల చేయండి

- సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ బహిరంగ లేఖ

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వం అసలు వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులతో పాటు, పెన్షనర్ల కుటుంబాలు ఎలా ఉన్నాయో, ఎప్పుడైనా అడిగి తెలుసుకున్నారా అంటూ ప్రశ్నించారు.ఉద్యోగులకు నెలనెల సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు సైతం సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం దురదృష్టకరమని మండి పడ్డారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. గత రెండు నెలలుగా చాలా జిల్లాల్లో రిటైర్డ్ ఉద్యోగులను పెన్షన్ ఇవ్వలేదు, రిటైర్డ్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలు ఉంటాయన్నారు. ఆసుపత్రులకు, మెడిసిన్, పౌష్టికాహారం కోసం డబ్బులు తప్పనిసరిగా అవసరం అవుతాయన్నారు. ఇది తెలిసి కూడా వారికి పెన్షన్ సకాలంలో చెల్లించకపోవడం అమానవీయం అన్నారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ మీ పాలన కారణంగా అప్పుల కుప్పగా మారిందన్నారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అదే రోజున రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పిన మీ మాట ప్రకటనలకు పరిమితమైందన్నారు. నెలల తరబడి రిటైర్డ్ ఉద్యోగులంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులందరిది ఇదే పరిస్థితి అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్‌కార్డులను నిర్వీర్యం చేసి, వారికి వైద్య సేవలు అందకుండా చేశారన్నారు. పదోన్నతులు, పోస్టింగులు మీ పరిమాణాలను నియమించుకుని అర్హులకు అన్యాయం చేశారన్నారు. ఈ ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిషన్ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి ఎన్నో విలువైన సూచనలు చేసినా అమలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. ఇదేనా ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు.

ఈనెలాఖరుతో మొదటి పిఆర్‌సి గడువు ముగియబోతుంది. వచ్చేనెల నుంచి కొత్త పిఆర్‌సి అమలులోకి రావాలన్నారు. కానీ ఇప్పటి వరకు మీరు కనీసం పిఆర్‌సి కమిషన్‌ను నియమించకపోవడమంటే ఉద్యోగులను, ఉపాధ్యాయులను దగా చేయడమే అన్నారు. కొత్త పిఆర్‌సిని అసలు అమలుచేసే లేదని, ఉద్యోగులు, పెన్షనర్లు మీకు ఓటేయ్యరని మీరు మీ సన్నిహితులతో అన్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. మీకు ఓట్లు, సీట్లే తప్ప ప్రజల బాగోగులు పట్టకపోవడం దుర్మార్గం అన్నారు. తక్షణమే పిఆర్‌సి వేసి ఉద్యోగులు, పెన్షనర్లు ఆశిస్తున్న విధంగా వేతనాలు, డిఏ పెంచాలని బిజెపి తెలంగాణ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బిజెపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## జిమ్‌ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్.. ఒకరి అరెస్టు

హైదరాబాద్ (మూసాపేట), జూన్ 19, ప్రభాతవార్త: సనత్‌నగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో జిమ్ ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి పేరు హరి సేనాపతి. ఒడిశాకు చెందిన హరి, బంజారాహిల్స్‌లో హెల్త్ అండ్ వెల్‌నెస్ పేరుతో ప్రొటీన్ ప్రొడక్ట్స్ అమ్మే షాప్ నిర్వ హిస్తున్నాడు. ఈ షాప్ ముసుగులో అతడు హానికారక స్టెరాయిడ్స్‌ను అమ్ము తు న్నాడు. ఇతనికి ఫేస్‌బుక్ ద్వారా చెన్నైకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. శ్రీనివాస్ వద్ద నుంచి స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో జిమ్ ట్రైనర్లకు అమ్ముతున్నట్లు పోలీసులు సమాచారం అందింది. వెంటనే రంగం లోకి దిగిన సనత్‌నగర్ పోలీసులు హరి సేనాపతిని అరెస్ట్ చేశారు. అతని వద్ద 33 రకాల ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. కాగా శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ కేసు గురించి డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మెఫెంటర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను ఉన్న హరి సేనాపతిని తాము అరెస్టు చేశామన్నారు. అతని వద్ద ఉన్న 288 ఇంజెక్షన్లను తాము సీజ్ చేశామని, వీటిని మార్కెట్‌లో 1000 రూపాయల నుండి 1400రూపాయల వరకు అమ్ముతున్నారని అన్నారు. ఈ ఇంజెక్షన్లను వైద్యులు ఆపరేషన్ థియేటర్‌లో వినియోగిస్తారని, బిపి లెవెల్స్ తక్కువ గా ఉన్నప్పుడు పెంచడానికి ఈ ఇంజెక్షన్ వాడతారని వివరించారు. అయితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు వీటిని వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అహ్మద్ ఖురేషి పరారీలో ఉన్నాడన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తున్న తెలంగాణ



## ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన సర్కార్

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి విద్య మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా ఉననతంగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ఆశయం.. ఆలోచన. విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ స్థానిక సంస్థలకు చెందిన బడులకు ప్రైవేటు విద్యా సంస్థల నుంచి విద్యార్థుల వలసలు పెరుగుతున్నాయి. 2022-23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షకు పైబలుకు విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పొందారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్రప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల నమోదు పెరిగింది. విద్యారంగంలో అత్యధిక గురుకులాలను కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో 1002 గురుకుల పాఠశాలల్లో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుంది.

మన ఊరు- మన బడి మరియు మన బస్తీ- మన మడి పథకం కింద దశల వారీగా రూ. 7289 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సర్వశిక్షా అభియాన్ కింద 44,588 పనులను చేపట్టి 38,182 పనులను పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాలలో 3 దశలుగా 26,065 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం రూ. 7289 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం 12 రకాల సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించనున్నారు. మొదటి దశలో 2021-22 విద్యా సంవత్సరానికి గాను 9123 పాఠశాలలు అంటే 35 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బలోపేతానికి రూ. 3497.62 కోట్లు అంచనా బడ్జెట్‌తో పనులు చేపట్టడం జరిగింది. ఇంటర్మీడియట్ కాలేజీల్లో ప్రతి ఏటా 10 శాతం విద్యార్థుల సామర్థ్యం పెంచుతూ వస్తున్నది. 2015-16 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజులను వసూలు చేయకుండా ప్రభుత్వం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. పరీక్షల సమయంలో విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడం కోసం సైకాలజిస్టులను నియమించింది. ఈ ఆఫీసు విధానాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తుంది. రాష్ట్రంలోని 34 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు. అత్యంత పారదర్శకంగా డిగ్రీ కాలేజీలలోని అడ్మిషన్ల కోసం దోస్త్ విధానాన్ని 2016-17 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు. రాష్ట్ర అవిర్భావం కంటే ముందు 450 మంది ఉన్న అధ్యాపకుల సంఖ్య మార్చి 31, 2023 నాటికి 1940కి పెరిగింది. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించినందుకు 2019-20 సంవత్సరంలో 96 కాలేజీలకు ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ లభించింది. సాంకేతిక విద్యలో 17 కొత్త భవనాలను రూ. 127.33 కోట్లతో నిర్మించారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత 12 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్థాపించారు. విద్యార్థుల్లో మార్కుల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గ్రేడింగ్ విధానాన్ని తీసుకొచ్చారు. డిప్లమా పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని ఆన్‌స్క్రీన్ డిజిటల్ ఎవల్యూషన్ సిస్టమ్(ఒఎస్‌డీఈఎస్) విధానాన్ని ప్రవేశ పెట్టారు. డిప్లమా కోర్సుల్లో ఓపెన్ బుక్ సిస్టమ్ విధానానిన ప్రవేశ పెట్టారు. సాంకేతిక విద్యాశాఖ తీసుకొచ్చిన సంస్కరణలతో డిప్లమా కోర్సుల పరీక్షా ఫలితాల్లో 39 శాతం పురోగతి సాధ్యమైంది.

## సుస్థిర నగరాల అభివృద్ధికి టి హబ్, అర్బాంకో భాగస్వామ్యం

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: సుస్థిరమైన నగరాల అభివృద్ధికి టి హబ్, అర్బాంకోతో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లనున్నాయి. పర్యావరణ వ్యవస్థ, మాల్దీవుల్లో అగ్రగామి పట్టణాభివృద్ధి సంస్థ అయి అర్బాంకో వ్యూహాత్మకంగా భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మాల్దీవు నగరాలను స్మార్ట్, స్థిరమైన పట్టణ కేంద్రాలుగా మార్చాలని అర్బాంకో సహకారం అందించాలన్న టి హబ్ లక్ష్యం. స్టార్టప్, నెట్‌వర్క్‌ను, మాల్దీవుల ప్రత్యేక పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను అనుకూలించడానికి అమలు చేయడానికి నైపుణ్యాన్ని ఉపయోగించుకోనున్నారు. టి.హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ మాల్దీవులలో స్మార్ట్, స్థిరమైన నగరాలను సృష్టించే ప్రయత్నంలో అర్బాంకోతో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. టి హబ్ శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, ఆవిష్కరణలో లోతైన నైపుణ్యం అర్బాంకో విజయన్ రియాలిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. టి హబ్‌తో భాగస్వామ్యం మాల్దీవులలో స్మార్ట్, స్థిరమైన నగరాల అభివృద్ధిని వేగవంతం చేస్తుందని తాము నమ్ముతున్నామని అర్బాంకో మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ లతీఫ్ అన్నారు.

## ముగిసిన పాలిసెట్ మొదటి విడత సర్టిఫికేట్ వెరిఫికేషన్

### రేపటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పాలిసెట్-2023 కౌన్సెలింగ్‌లోని సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. సోమవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 25,706 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసినట్లు సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతకు సంబంధించి వెబ్ ఆప్షన్లకు రేపటి(బుధవారం) వరకు అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు 12,274 మంది విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో పేర్కొంటూ వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రేపటితో ముగియనున్న వెబ్ ఆప్షన్ల అనంతరం సీట్ల కేటాయింపును చేపడతారు.

## దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండి పడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శివరెడ్డి, టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్, ప్రేమలాల అగర్వాల్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కాకున్నా దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ఆయన కుటుంబం రాష్ట్రాన్ని కొల్లగొట్టారన్నారు. హరితహారం పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నా రన్నారు. హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేశామని కెసిఆర్ చెప్పున్నారన్నారు. రాష్ట్రంలో హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేస్తే మొక్కలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. చెప్పిన లెక్కలకు వాస్తవానికి చాలా తేడా ఉందన్నారు. హరితహారం కోసం చేసిన ఖర్చులో 70శాతం డబ్బులను దోచేశారన్నారు. హరితహారంలో విచ్చల విడిగా డబ్బులను దోచుకున్నారన్నారు. సర్కారు చెబుతున్నట్లు నాటిన మొక్కల రాష్ట్ర భూమి సరిపోదన్నారు. హరితహారంలో ప్రభుత్వం చెబుతున్నవన్నీ కాకి లెక్కలన్నారు. కెసిఆర్ చెప్పేవన్నీ వాస్తవాలు అయితే సమగ్ర విచారణకు ఆదేశించాలన్నారు. నీళ్ల దోపిడి, ఇసుక దోపిడి, చెట్ల పేరుతో దోపిడి, ప్రాజెక్టుల పేరుతో దోపిడి, లిక్కర్ దోపిడి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హరితహారం అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. మొక్కమొక్కకు లెక్క తీస్తామన్నారు. సచివాలయంలో అవినీతి జరిగిందని, అమరవీరుల స్థూపంలో కూడా అవినీతి జరిగిందని, దీనిపై నిపుణుల కమిటీ వేసి విచారణ జరిపిస్తామన్నారు.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, విహెచ్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, ఎర్రసత్యనారాయణ తదితరులు

## రూ. లక్ష రుణం అన్ని కులాలకు ఇవ్వాలి

### పెండింగ్‌లో ఉన్న 5.77లక్షల దరఖాస్తులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం 14బిసి కులవృత్తులకు లక్షరూపాయల సహాయం ప్రకటించిందని దీనిని బిసి జాబితాల్లోని 130 కులాలకు వర్తింపజేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన బిసిబంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని గత ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న 5లక్షల 77వేల మందికి వెంటనే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలోని ఓహోటల్‌లో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్ ఆధ్వర్యంలో బిసి సంక్షేమసంఘం స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈవేడుకల్లో కృష్ణయ్యతో పాటు మాజీ ఎంపి వి.హనుమంతరావుపాల్గొని వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిసిలు అన్నివిధాలుగా అన్యాయానికి గురవుతున్నారని 9ఏళ్ల కెసిఆర్ పాలనలో బిసిలకు సబ్సిడీ రుణాలు విడుదల కాలేదని ఆరోపించారు. బిసి కార్పొరేషన్‌లోని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, మండల్ మిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆర్.కృష్ణయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా బిసి కళాకారుడు రామలింగం పాడిన పాటకు విహెచ్ నృత్యం చేసి అందరిని ఉత్తేజపరిచారు.

# 8వ అంతస్తు పైనుంచి దూకి ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య



ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## అదనపు కట్నం కోసం నిత్యం భర్త వేధింపులే కారణం!

హైదరాబాద్ (సికింద్రాబాద్), జూన్ 19, ప్రభాతవార్త: అదనపు కట్నం కోసం భర్త పెడుతున్న వేధింపులు తాళలేక ఓ మహిళ తన ఇద్దరు పిల్లలు సహా ఆత్మ హత్య చేసుకుంది. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సికింద్రాబాద్ బన్సీ లాల్‌పేట్ డివిజన్‌లోని జీవైఆర్ బస్తీలో ఈ సంఘటన జరిగింది. కవల పిల్లలైన ఇద్దరిని 8వ అంతస్తు పైనుంచి తోసేసిన మహిళ తాను కూడా దూకి ఆత్మహత్య చేసుకుంది. బన్సీలాల్‌పేట్‌లోని జీవైఆర్ బస్తీలో నివాసం ఉండే సౌందర్య, తన ఇద్దరు రెండు సంవత్సరాల (కుమారుడు, కుమార్తె) నిత్య, నిదర్శన కవల పిల్లలు సోమవారం మధ్యాహ్నం ఎనిమిదవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అదనపు కట్నం కోసం భర్త నిత్యం పెట్టే వేధింపులు తట్టు కోలేకపోయారు. కొన్నిరోజుల కిందట సౌందర్య కుటుంబసభ్యులకు విషయం చెప్పగా వారు కూడా కోరిన కట్నం కొన్ని రోజుల తరువాత ఇస్తామని చెప్పినప్పటికి వేధింపులు ఆపలేదు. దీంతో సౌందర్య తన పిల్లలను బిల్డింగ్ పైనుంచి తోసేసి తాను కూడా దూకడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కొద్ది సమయం కిందటి వరకు సౌందర్య తమతోనే చలాకీగా మాట్లాడుతుండగా పిల్లలు ఆడుకుంటుండడం కనిపించిందని, ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవడం ఊహించలేకపోయామని స్థానికులు ఆవేదన చెందారు. వారింట్లో తరచూ గొడవలు జరిగేవని, తాముకూడా వారికి సర్ది చెప్పేవారమని తెలిపారు.

### మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ సంతాపం..

సౌందర్య తన ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సంఘటనకు కారణమైన నిందితుడిపై పోలీసులు కఠినచర్యలు తీసుకుంటారని మంత్రి హామీ ఇచ్చారు. వీరికి ఎలక్షన్ సహాయం చేయవలసిందిగా ప్రభుత్వం, మంత్రిగా తాను సిద్ధంగా ఉంటామని శ్రీని వాస్ యాదవ్ తెలిపారు. మృతులకు తన ప్రగాఢసంతాపాన్ని తెలిపారు.


# ఆ మ్యాచ్ అహ్మదాబాద్‌లో ఆడబోం..



## వన్డే వరల్డ్‌కప్‌కు బిసిసిఐకి పిసిబి షరతులు!

**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్ అహ్మదాబాద్ మ్యాచ్‌ను మేం ఆడబోమని వేదికను మార్చాల్సిందేనని పాకిస్థాన్‌బోర్డు మళ్లీ పట్టుబట్టింది. హైబ్రిడ్‌మోడల్‌లో నిర్వహించాలని పట్టు నిలుపుకున్న పాకిస్థాన్ వన్డే వరల్డ్‌కప్ పరంగా కొన్ని ఆంక్షలుపెడుతోంది. వరల్డ్‌కప్‌కోసం బిసిసిఐ ఇప్పటికే షెడ్యూలు రెడీచేసింది. ఈ షెడ్యూలుప్రకటించేందుకు కూడా బిసిసిఐ సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే ఐసిసికి షెడ్యూలు పంపింది. దీనిపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అభ్యంతరాలు తెలిపింది. భారత్‌తో తాము ఆడే మ్యాచ్‌ను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆడేందుకు తాము సిద్ధంగాలేమని ఇన్ని రోజులు పిసిబి పట్టుపట్టింది. ఇపుడు మరో వేదికపైకూడా అసంతృప్తి వ్యక్తంచేసింది. వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ జట్టు ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్‌ఆడాల్సి ఉంది. దీన్ని చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. అయితే ఈ వేదిక మార్చాలని పిసిబి అంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌ను చెన్నైలో ఎదురోడానికి తాము సుముఖంగా లేమని పిసిబి చెబుతోంది. ఆఫ్ఘన్ స్పిన్‌బౌలింగ్ బలంగా ఉండటంవల్లనే పిసిబి భయపడుతోందని తెలుస్తోంది. ఈటోర్నీలో బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాను పాక్ ఎదుర్కొంటుంది.

ఈ వేదికను కావాలంటే చెన్నైకి మార్చాలని ఆఫ్ఘన్ మ్యాచ్‌ను బెంగళూరుకు మార్చాలని పిసిబి డిమాండ్‌చేస్తోంది. బిసిసిఐ ఇచ్చిన షెడ్యూలు ముసాయిదాను సెలక్టర్లు, నిపుణులకు పిసిబి పంపించింది. వాళ్లు కొన్ని మ్యాచ్‌లు వేదికల పరంగా అసంతృప్తి వ్యక్తంచేసారని పిసిబి అధికారులు చెపుతున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో చేపాక్‌లో ఆస్ట్రేలియాతో బెంగళూరులోజరిగే మ్యాచ్‌లపై ముఖ్యంగా సెలక్టర్లు అసంతృప్తి వ్యక్తంచేసారు. అందుకే ఈ వేదికలు రెండింటినీ మార్చాలని బిసిసిఐని అడగాలని అనుకుంటున్నట్లు తెలిపారు. పాక్ మ్యాచ్‌ను బెంగళూరుకు, ఆసీస్ మ్యాచ్‌ను చెన్నైకి మార్చాలని అడగాలని వారు సూచించినట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి.



# నేనైతే పాక్‌టీమ్‌ను భారత్‌కు పంపను

## వన్డే వరల్డ్‌కప్‌పై పాక్‌మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్

**రావల్పిండి:** భారత పాకిస్థాన్‌మధ్య చాలా ఏళ్లుగా ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడంలేదు. రాజకీయ ఉద్రిక్తతలే ఇందుకుకారణం. కేవలం ఐసిసి మెగా టోర్నీల్లో మాత్రమే రెండు జట్లు తలపడుతున్నాయి. 2008లో భారత్ చివరిగా పాకిస్థాన్‌లో పర్యటించింది. అనంతరం పాక్‌జట్టు భారత్‌లోరెండుసార్లు పర్యటించగా మన టీమ్ అక్కడికి ఒక్కసారి కూడావెళ్లలేదు. 2023 ఆసియాకప్ పాకిస్థాన్‌లోజరగాల్సి ఉన్నా తాము పాక్‌లో పర్యటించబోమని భారత్ చెప్పింది. దనీఇతో ఆటోర్నిన హైబ్రిడ్‌మోడల్‌లో నాలుగు మ్యాచ్‌లు పాక్‌లోను, తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోనలు నిర్వహిస్తున్నారు. బిసిసిఐ వ్యవహారశైలి హేతుబద్ధంగా లేదని పాక్‌మాజీ ఆటగాడు జావెద్ మియాందాద్ కీలక వ్యాఖ్యలుచేసాడు.

టీమిండియా పాక్‌లో పర్యటించేందుకు బిసిసిఐ అంగీకరించకపోతే వన్డేప్రనపంచకప్ మ్యాచ్‌లు ఆడేందుకు వెళ్లవద్దన్నాడు. 2012లో పాకిస్థాన్ జట్టు భారత పర్యటనకువెళ్లింది. 2016లో కూడా పర్యటించింది. ఇపుడు ఇక్కడికి రావడం భారత్ వంతు. నాకు నిర్ణయం తీసుకునే అధికారం ఉంటే పాక్‌భారత్‌లో ఏమ్యాచ్ ఆడేందుకు అనుమతించను. ప్రపంచకప్ ఆడేందుకు కూడా వెళ్లనివ్వనని అన్నాడు. మేం భారత్‌లో ఆడేందుకు నిరంతరం సిద్ధంగా ఉంటామని, కానీ వారినుంచే సానుకూల స్పందన ఉండదని అన్నాడు. పాకిస్థాన్ క్రికెట్‌పెద్దదని, ఇప్పటికే నాణ్యమైన ఆటగాళ్లను తయారుచేస్తున్నామని, కాబట్టి మేం భారత్‌కువెళ్లక పోయినా దానివల్ల మాకు ఎలాంటి నష్టం ఉండదని జావెద్ వ్యాఖ్యానించాడు. క్రికెట్ అనేది ప్రజలను ఒకచోట చేర్చేక్రీడ అని క్రీడల్లో రాజకీయ అంశాలు ప్రధానం కాకూడదని ఆన్నాడు.

# ఉదారత చాటుకున్న ఫుట్‌బాల్ కప్ విజేత టీమ్!



**భువనేశ్వర్:** ఇంటర్‌కాంటినెంటల్‌ఫుట్‌బాల్‌కంప్‌గెలిచిన భారత ఫుట్‌బాల్ టీమ్ కప్ గెలవడంతోపాటు తన ఉదారతను కూడా చాటిచెప్పింది. ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్‌కప్ ఫైనల్‌లోభారత్ ఘనవిజయం సాధించడంతో ఒడిశా ప్రభుత్వం సునీల్‌ఛేత్రి జట్టుకు కోటి బహుమతిగా ప్రకటించింది. అయితే ఇదే రాష్ట్రంలో ఇటీవల గోరరైలుప్రమాదంచోటుచేసుకుని 280 మందికిపైగ ఆమృతిచెందా భారీ సంఖ్యలో ప్రయాణీకులు గాయపడ్డ విషయం తెలిసిందే. దీనితో తమకు ప్రకటించిన బహుమతినుంచి 20 లక్షలను రైలుప్రమాద బాధిత కుటుంబాలకు ఇవ్వాలని ఫుట్‌బాల్ జట్టునిర్ణయించిందని టీమ్‌ప్రకటించింది. మాజట్టుగెలిచినందుకు నగదు బహుమతిప్రకటించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలని అయితే ఇదే సమయంలో మేం అందులోనుంచి 20 లక్షలను రైల్వేప్రమాద బాధితులకు అందించాలనుకుంటున్నట్లుడ్రెస్సింగ్‌రూమ్‌నుంచి తీసుకున్న సమిష్టినిర్ణయం అని భారత ఫుట్‌బాల్‌జట్టు ట్వీట్‌చేసింది. ఆదివారం జరిగినఫైనల్స్‌లో 2-0గోల్స్‌తో లెబనాన్‌ను ఓడించింది.



# ఒక్క మ్యాచ్ ఓడితేనే కెప్టెన్సీ మార్చాలా?

## ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ విస్మయం

**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ జట్టు ఓటమితో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను మార్చేస్తారన్న ప్రచారంపై ఆసీస్ మాజీ కెప్టెన్‌మైకేల్‌క్లార్క్ విస్మయం వ్యక్తంచేసాడు. ఒక్క మ్యాచ్ ఓడిపోగానే రోహిత్‌ను చెత్తకెప్టెన్ అనడం కరెక్ట్ కాదని క్లార్క్ అన్నాడు. నేనైతే రోహిత్‌పైనే నమ్మకం ఉంచుతానని ఆతడు మంచి కెప్టెన్ అని అన్నాడు. తన అగ్రెసివ్ విధానం నాకు ఎంతో ఇష్టం అన్నాడు. ఎంత పాజిటివ్‌గా ఉంటాడో అంతే పాజిటివ్‌గా ఆడతాడని అన్నాడు. ఐపిఎల్‌లో కెప్టెన్‌గా ఆతని సక్సెస్ చూడాలని క్లార్క్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా గెలవలేదనే కారణంతో జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ పనికిరాడని అనడం సమంజసంకాదని వరుసగా రెండోసారి భారత జట్టు ఫైనల్‌చేరిందన్న అంశం మరిచిపోకూడదన్నాడు. అదికూడా టెస్టుల్లో ఈఫీట్‌సాధించడం అంత ఈజీ కాదని గత నాలుగేళ్లలో ఈటీమ్ ఆడిన టెస్టులుచూస్తేనే వాళ్లు ఎంతగొప్పగా ఆడుతున్నారో అర్థం అవుతుందని వన్డేవరల్డ్‌కప్ కూడా ఉన్న నేపథ్యంలోజట్టులో నిలకడ ముఖ్యమని క్లార్క్ హితవుచెప్పాడు.

# గాయం చూసికూడా జరిమానా వేస్తారా?

## మొయిన్ ఆలీకి ఫైన్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్

**లండన్:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులో ఇంగ్లండ్ వెటరన్ ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీపై ఐసిసి భారీ జరిమానా విధించింది. మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా విధించింది. గతంలో టీమిండియా స్పిన్నర్ రవీంద్రజడేజాకు కూడా అలాగే ఐసిసి ఫైన్‌వేసింది. ఈ సిరీస్‌కోసం రిటైర్‌మెంట్ వెనక్కుతీసకున్న మొయిన్ ఆలీ మంచి బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసాడు. రెండోరోజు ఆటలో తన వేలికి నొప్పిపుట్టకుండాస్ప్రే కొట్టుకున్నాడు. దీనితో అది ఐసిసి నిబంధనల్లో లెవల్ వన్ తప్పుగా భావించిన అంపైర్లు మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా వేసారు. అయితే ఇలా ఆతడికి ఫైన్ వేయడం సరికాదని ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ బ్రాడ్‌హాగ్ అన్నాడు. ఆలీ కావాలంటే డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లి స్ప్రేకొట్టుకని రావచ్చని, అతనేం కావాలనిక్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఏమీచేయలేదని హాగ్ అన్నాడు.

# రోహిత్ వారసుడి ఎంపిక ఇలాగేనా?

## బిసిసిఐపై మాజీ సెలక్టర్ వెంగ్ సర్కార్ మండిపాటు



**ముంబయి:** ఐసిసి ట్రోఫీ కోసం భారత్ నిరీక్షిస్తోంది. ఇప్పటివరకూ 2013 తర్వాత ఒక్క ఐసిసి టైటిల్‌కూడా నెగ్గలేదు. వరుసగా రెండోసారి కూడా ఓటమి పాలయింది. ద్వైపాక్షిక సిరీస్‌లో సత్తా చాటుతున్నా ఐసిసి నాకౌట్లలో భారత్ జట్టు తడబడుతుండటం పట్ల కొంత కాలంగా చర్చనడుస్తోంది. టీమిండియా మాజీ సెలక్టర్ 1983 వరల్డ్‌కప్ గెలిచిన జట్టులో సభ్యుడయినదిలీప్ వెంగ్ సర్కార్ భారత జట్టు వైఫల్యాల పట్ల జట్టును నడుపుతున్న తీరుపట్ల తీవ్రంగా నిరాశచెందారు. రోహిత్ శర్మకు సరైన వారసుడిని తయారుచేయలేక పోయారంటూ గత కొన్నేళ్లుగా సెలక్టర్ల తీరుపై వెంగ్ సర్కార్ మండిపడ్డారు. దురదృష్టం ఏంటంటే గత ఆరేడేళ్లుగా సెలక్టర్లలో విజన్ ఆటగురించి లోతైన పరిజ్ఞానం క్రికెట్ సెన్స్ కనిపించలేదని, ప్రధాన ఆటగాళ్లు అందుబాటులో లేకపోతే ఒకేసారి ఒకటికంటే ఎక్కువ పర్యటనలు చేయాల్సి వస్తే సీనియర్ ఆటగాడైన శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌చేసారు. భావి కెప్టెన్‌ను తీర్చిదిద్దడం ఇలాగేనా అని వెంగ్‌సర్కార్‌ప్రశ్నించారు. బిసిసిఐ ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుఅని సరిగా ముందుకువెళ్లలేకపోయిందన్నాడు. ఎవరినీ తీర్చిదిద్దలేదు. ఓప్రణాళిక లేకుండా వ్యవహరించారన్నాడు. మన బెంచ్ బలం ఎక్కడుంది. ఐపిఎల్ నిర్వహించడం మీడియా హక్కులరూపంలో కోట్లు సంపాదించడం ఇదేనా పెద్ద ఘనత అని వెంగ్ సర్కార్ ఎద్దేవాచేసారు.

# లగ్జరీ కార్ల టైర్ల కంపెనీపై నియంత్రణ నిలిపివేత

**చైనా, జూన్ 19:** ఐరోపా సమాఖ్యలోని కీలక దేశమైన ఇటలీకి చెందిన లగ్జరీ కార్ల టైర్ల తయారీ సంస్థ పిరెల్లీ విషయంలో చైనాకు ఎదురుదెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ కంపెనీ సినోకెమ్‌కు మిలన్ కేంద్రంగా పనిచేసే పిరెల్లీలో 37 శాతం వాటాలున్నాయి. ఈ నేపథ్యంలో సినోకెమ్ నియంత్రణాధికారాలను ఇటలీ నిలిపివేసింది. ఇప్పటికే పశ్చిమ దేశాలకు చైనాకు మధ్య విబేధాలు తీవ్ర స్థాయికి చేరిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనాలో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ఇటలీ ఈ చర్యను తీసుకోవడం విశేషం. ఈ పరిణామాలపై పిరెల్లీ పెట్టుబడిదారులకు ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం కంపెనీ మాజీ సిఇఒ, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మార్కో ట్రెంచెట్టీకి చెందిన కామ్‌ఫిన్‌కంపెనీ మాత్రమే సిఇఒ అభ్యర్థులను నామినేట్ చేస్తుందని పేర్కొంది. ఈ కంపెనీలోని కార్పొరేట్ కార్యనిర్వహణలో చేసే ఎటువంటి మార్పులైనా ప్రభుత్వ పరిశీలన తర్వాతే జరగాలని ఆదేశించింది. పిరెల్లీలో చైనాకు చెందిన కంపెనీలకు దాదాపు 49శాతం వాటాలు న్నాయి. కంపెనీ ప్రస్తుత షేర్‌హోల్డర్ విధానాలను మార్చాలని భావిస్తున్నట్లు ప్రధాన వాటాదారు అయిన సినోకెమ్ ఇటలీ ప్రభుత్వానికి మార్చిలో సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటలీలోని గోల్డెన్ పవర్ ప్రొడ్యూసర్ నిబంధనల కింద ఈ ఒప్పందాన్ని ప్రధాని జార్జియో మిలోని పరీక్షించారు. ఇటలీకి వ్యూహాత్మకంగా కీలకమైన కంపెనీలను రక్షించేందుకు గోల్డెన్‌పవర్ ప్రొడ్యూసర్ నిబంధనలను వాడతారు. పిరెల్లీని 2015లో 7.1 బిలియన్ యూరోలకు కొందరు ఇన్వెస్టర్ల బృందం కొనుగోలు చేసింది. దీనిలో కెమ్‌చైనా, కామ్‌ఫిన్ కంపెనీలు కూడా ఉన్నాయి. ఆరెల్ల తర్వాత కెమ్‌ఫిన్ చైనా ప్రభుత్వ రంగ కంపెనీ సినోకెమ్‌లో విలీనమైంది. దీంతోపాటు ప్రభుత్వ రంగానికి చెందిన సిల్క్ రోడ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు కూడా పిరెల్లీలో 9శాతం వాటా ఉంది.



# వాణిజ్యం

## రేటింగ్ అప్‌గ్రెడేషన్‌కు భారత్ కసరత్తు

**ముంబై, జూన్ 19:** ప్రపంచమంతా ఆర్థిక అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్న వేళ ఇండియా ఓ బ్రైట్ స్పాట్ అంటూ పలు అంతర్జాతీయ సంస్థలు కొనియాడాయి. అయితే ఆ పొగడ్తల వెనుక పలు కారణాలు ఉంటాయనడంలో సందేహం లేదు. కానీ ఇటీవల పలు రేటింగ్ సంస్థలు భారత్‌పై తమ దృక్పథాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రేటింగ్ పెంపు కోసం భారత అధికారులు మూడీస్‌ను సంప్రదించినట్లు కూడా తెలిసింది. అంతర్జాతీయ విపణిలో ఇండియాకు మంచి ఇమేజ్ ఉంది. కానీ దానిని ఉపయోగించి క్రెడిట్ రేటింగ్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి ఏజెన్సీలను మాత్రం ఒప్పించలేకపోయింది. భారత బలాలను గుర్తించినప్పటికీ, ఇండియాకు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ బిఎఎ3 రేటింగ్‌ను ఇచ్చింది. ఫిచ్, ఎస్అండ్‌పి కూడా అదే బాటలో బిబిబి-రేటింగ్‌ను నిర్ణయించాయి. ఇది అత్యల్ప పెట్టుబడి గ్రేడ్‌ను సూచిస్తుంది. మూడీస్ ఎగ్జిక్యూటివ్‌లను కలిసినప్పుడు భారత ప్రభుత్వ అధికారులు మరియు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ రేటింగ్ అప్‌గ్రేడ్ కోసం విజ్ఞప్తి చేసినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో ఏజెన్సీని ఒప్పించేందుకు బడ్జెట్, పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు, రుణాలను కీలక అంశాలుగా ప్రస్తావించినట్లు, ఇతర ఆర్థిక వ్యవస్థలు ఇండియా కంటే ఎక్కువగా రేట్ చేయబడడంతో సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్నారని పేర్కొంది. 2023లో ఆర్థిక వృద్ధి 7.2 శాతానికి చేరుకోవడం, గత నెల అంచనాలు 6.1శాతాన్ని మించడంతో మూడీస్ తన నిర్ణయం మార్చుకుంటుందని ఆశిస్తున్నారు. అయితే మూడీస్ ఉపయోగించిన గణాంకాలను ప్రశ్నించడం, ఇండియాని ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచూడడం వంటివి చేయలేదని తెలుస్తోంది. నగదు ప్రవాహాన్ని పెంచడానికి క్రెడిట్ రేటింగ్స్ ముఖ్యమని ప్రధాన ఆర్థిక సలహాదారు పేర్కొన్నారు.




# నిలకడగా పసిడి ధరలు

**ముంబై, జూన్ 19:** మహిళలకు అత్యధిక ప్రియమైన వాటిలో పసిడి ఒకటి. బంగారం కొనుగోలుకు మహిళలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. ఇక పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనుగోలు మరింత ఎక్కువైంది. సోమవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,110గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,100గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,490గా ఉంది. న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,260గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,260గా ఉంది. కోల్‌కతాలో బంగారం 22 క్యారెట్ల ధర రూ.55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,150గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,610గా ఉంది. హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా ఉంది. విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్లు 55,100లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.60,100గా ఉంది. ఇక వెండి ధర ముంబైలో కేజీ ధర రూ.73,500లుగా ఉండగా, చెన్నైలో రూ.78,800లుగాఉంది. ఢిల్లీలో వెండిధరరూ.73,500లుగా ఉండగా, కోల్‌కతాలో వెండి ధర రూ.73,500లుగా ఉంది. బెంగళూరులో వెండి ధర కేజీ రూ.74,750గా ఉండగా, హైదరాబాద్‌లో వెండి ధర కేజీ రూ.73,500, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి ధర రూ.78,800లుగా ఉన్నాయి.



# పిఎస్‌యుల నుంచి కేంద్రానికి భారీ డివిడెండ్




**ముంబై, జూన్ 19:** 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం 67 లిస్టెడ్ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రికార్డుస్థాయిలో డివిడెండ్‌ను పొందే అవకాశం ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో అందుకున్న రూ.50,583 కోట్ల డివిడెండ్ కంటే ఈ సారి 24.7 శాతం ఎక్కువగా రూ.63,056 కోట్లను పొందవచ్చని బిజినెస్ స్టాండర్డ్ నివేదిక తెలిపింది. ఇది కరోనా మహమ్మారి యేడాదిలో ప్రభుత్వం అందుకున్న రూ.29,049 కోట్ల కంటే రెండింతలు ఎక్కువ కావడం విశేషం. ప్రస్తుతానికి గెయిల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, బాల్మెర్ లారీలతో సహా పలు పిఎస్‌యులు ఇంకా తుది ఈక్విటీ డివిడెండ్‌ను ప్రకటించకపోవడంతో మొత్తం ఎంత డివిడెండ్ కేంద్ర ప్రభుత్వానికి అందనుందనే దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం అందుకోబోయే మొత్తం డివిడెండ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటాయే దాదాపు రూ.18వేల కోట్లు ఉంటుందని అంచనా. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ.11,525 కోట్ల కంటే 56శాతం ఎక్కువ. కోల్ ఇండియా, ఓఎన్‌జిసి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ సంస్థలు రూ.45 వేల కోట్ల వరకు అందచేయనున్నాయి. ఇది అంతకుముందు ఇచ్చిన దాని కంటే 15,4శాతం అధికమని నివేదిక పేర్కొంది.

# మార్కెట్లకు ఎఫ్‌పిఐల జోరు

**న్యూఢిల్లీ, జూన్ 19:** భారత్ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు వరుసగా నాలుగో నెలలోనూ పెట్టుబడులను కొనసాగించారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూలంగా ఉండడంతో ఎఫ్‌పిఐలు జూన్‌లో ఇప్పటివరకు రూ.16,405 కోట్ల విలువైన నిధులు భారత్ మార్కెట్లలో ఉంచారు. గత నెలలో తొమ్మిది నెలల గరిష్టం రూ.43,838 కోట్లు, అంతకుముందు ఏప్రిల్‌లో రూ.11,631 కోట్లు, మార్చిలో రూ.7,936 కోట్ల విలువైన షేర్లను ఎఫ్‌పిఐలు కొనుగోలు చేశారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు



జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో ఎఫ్‌పిఐలు రూ.34వేల కోట్లకుపైగా వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుత ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణిని పరిశీలిస్తే ఎఫ్‌పిఐలు మరికొంత కాలం పాటు భారత మార్కెట్లపై విశ్వాసాన్ని కొనసాగిస్తారని ఒక నివేదిక తెలిపింది.

# బెటర్‌డాట్‌కామ్‌లో ఉద్యోగాల కోత

**ముంబై, జూన్ 19:** లేఆఫ్స్ పేరు వింటుంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. గతంలో కేవలం ఐటి కంపెనీలకే పరిమితమైన ఈ పేరు, ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలనూ వణికిస్తోంది. దిగ్గజ కంపెనీలు కూడా ఆర్థిక మందగమనం పేరిట ఉద్యోగులపై వేటు వేస్తూ, ఖర్చులు తగ్గించుకుంటూనే ఆదాయం పెంచుకుంటున్నాయి. తాజాగా బెటర్‌డాట్‌కామ్ 4వేల మందికి ఉద్వాసన పలికడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బెటర్‌డాట్‌కామ్ సిఇఒ జూమ్ కాల్ ద్వారా ఉద్యోగులను తొలగించిన నెలరోజుల్లోనే కంపెనీలో మళ్లీ లేఆఫ్‌లు ప్రారంభమైనట్లు నివేదికలు వెలువడ్డాయి. ఇప్పటివరకు యుఎస్, ఇండియాలో దాదాపు 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ ప్రకటించారని తెలిసింది. తాజా తొలగింపుల రౌండ్‌లో బెటర్‌డాట్‌కామ్ తన మొత్తం రియల్ ఎస్టేట్ బృందాన్ని తొలగించినట్లు టెక్క్రంజివ్ తెలిపింది. తమ యూనిట్‌ను కూడా మూసివేసినట్లు వెల్లడించింది. అయితే ఈ దఫా ఉద్యోగాల కోతలో ఎంతమందికి పింక్ స్లిప్‌లు ఇచ్చారో మాత్రం స్పష్టంగా తెలియచేయలేదు. ఈ మార్ట్‌గేజ్ సంస్థ కూడా ఇన్-హౌస్ నుంచి భాగస్వామ్య ఏజెంట్ మోడల్‌కు మారాలని యోచిస్తున్నట్లు మీడియా నివేదికలు కూడా స్పష్టం చేశాయి. కొన్ని నెలల క్రితం బెటర్‌డాట్‌కాం సిఇఒ జూమ్‌కాల్ ద్వారా 900 మంది ఉద్యోగులను తొలగించారు. దీంతో ఆయనపై పలు విమర్శలు వచ్చాయి. యేడాది తర్వాత కంపెనీ ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా నిష్క్రమించడానికి లేదా తొలగించడానికి ఒక ఆప్షన్ ఇచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా 4వేల మంది వరకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14

# ఉపాధి హామీ పనుల్లో కమాలాపూర్ టాప్

**ఒకేరోజు 6901 కూలీల హాజరు..**
**ఎంపిడివో, ఎపివోలను అభినందించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారిద్రరేఖకు దిగువన ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం కింద ఆర్థిక పరిపుష్ట కల్పిస్తున్నది. అందులో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గంలోని కమాలాపూర్ మండల పరిధిలోని 24 గ్రామాల పరిధిలో ఈ సంవత్సరం ఏప్రిల్ 1వ తేది నుండి ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. మొదట ఏప్రిల్ నుండి మే మొదటి వారం వరకు ఎక్కువ సంఖ్యలో కూలీలు హజరైనప్పటికి రాను రాను ఎండ తీవ్రతకు వడగాలులు వీచడంతో కొద్ది మొత్తంలో కూలీల సంఖ్య తగ్గిపోయింది. గత వారం రోజులుగా మండలంలో ముమ్మరంగా పనులు మొదలయ్యాయి. తెలంగాణ రాష్ట్ర పది వసంతాల ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా సోమవారం హరితహారం పనుల కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు 6901మంది హాజరై రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ముమ్మరంగా పనిచేసారు. ఈ సంవత్సరం రాష్ట్ర చరిత్రలోనే ఉపాధి హామీ పనుల కింద ఒక్కరోజు ఇంతమంది కూలీలు హాజరుకావడం హర్షనీయం.
ఈ విషయంపై ఎంపిడివో పల్లవి, ఎపివో రమేష్‌లను ప్రభాతవార్త ప్రశ్నించగా వారు ఈ విధంగా స్పందించారు. కమాలాపూర్ మండలంలోని 24గ్రామాల పరిధిలో 8094 కుటుంబాలు ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తు చేసుకోగా, 11వేల మందికి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. 10,141మందికి ఆధార్‌కార్డుతో ఉపాధి హామీ పనులు లింక్ అయ్యాయని తెలిపారు. 10,513మందికి ఉపాధి హామీ పనులను కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. చెరువులలో పూతిక తీత పనులు, ఫీడర్ ఛానల్ పనులు, ఫిల్టర్ ఛానల్ పనులు, ఎస్సారెస్పి కెనాల్ పనులు, హారితహారం పనులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో, ఎపివోలు తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ బాధ్యతలను ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ప్రతి కూలీకి ఒకరోజుకు 137రూపాయల నుండి 221 రూపాయలు కూలీ లభిస్తుందని అన్నారు. సోమవారం వాతవరణంలో మార్పులు రావడంతో 24గ్రామాల పరిధిలో అత్యధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు హాజరై చెరువు పూతిక తీత పనులు చేపట్టగా అనంతరం 2700 చెట్లు నాటే గుంతలను తవ్వి సిద్ధం చేయగా వేపుగా ఉన్న 630చెట్లను నాటడం జరిగిందని అన్నారు. గ్రామాలలో ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడంపై హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎంపిడివో పల్లవిని, ఎపివో రమేష్‌ను, ఫీల్డ్ అసిస్టెంట్లను, పంచాయితీ కార్యదర్శులను కలెక్టర్ అభినందించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉపాధి హామీ పనులు కల్పించడంలో కమాలాపూర్ మండలం టాప్‌లో నిలబడింది. ఈ ఉపాధి పనులపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

## హుజురాబాద్ వాసికి డాక్టరేట్...

**అభినందించిన ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంఘం నేతలు**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన బొడిగె మమతకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంబిఏలో డాక్టరేట్ పిహెచ్‌డి పట్టాను శనివారం నాడు అందుకున్నారు. నిరుపేద కుటుంబంలోని బొడిగే శ్రీమతి-మల్లయ్య దంపతులకు సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన హుజురాబాద్‌లోనే ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించారు. హన్మకొండలో డిగ్రీ పూర్తి చేసిన మమత అనంతరం ఉన్నత చదువుల కోసం ఆసక్తితో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంబిఏ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. ఆ తదుపరి ప్రొఫెసర్ వి శేఖర్ పర్యవేక్షణలో భారత బ్యాంకింగ్ రంగంలో కస్టమర్ ఆధారిత బ్రాండ్ ఈక్విటీని నిర్ణయించే అంశాలపైన పరిశోధనలు చేసి ప్రాజెక్టును అందజేసారు. ఆమోదించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మమతకు డాక్టరేట్ ప్రధానం చేసారు. ఈ సందర్భంగా సోమవారం మమతను హుజురాబాద్ డివిజన్ ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మారపెల్లి సంజీవరావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సురంగల్ సత్యం, కుర్రోల్ల కంపెనీ ఉపాధ్యక్షులు అంబాలవెంకటేష్, హుజురాబాద్ డివిజన్ కోశాధికారి తిరుపతి, రొంటాల సుమన్, సుధీర్, సతీష్‌లతో పాటు పలువురు మమతను అభినందించారు.

## ఆలయ పున: నిర్మాణం కోసం మహాదేవునికి ప్రత్యేక జలాభిషేకం.



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
పల్లవ రాజులు, కాకతీయ రాజుల కాలంలో సుమారు 800వందల సంవత్సరాల క్రితం నిర్మించి ప్రతిష్టించిన మహ శివలింగాన్ని వేద పండితులచే శాస్త్రోక్తంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మూలవిరాట్‌ను పక్కకు జరిపి అదేస్థానంలో కొత్త ఆలయ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా ఎలాంటి అరిష్టాలు వాటిల్లకుండా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలోని శివాలయంలో బుధవారం ఉదయం 5గంటల నుండి పరమశివునికి ప్రత్యేక జలాభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బస్మాంగులం శంకరయ్య తెలిపారు. చెల్పూర్‌ను ఆనుకుని ఉన్న ఆమ్లేట్స్ కుర్మపల్లి, రాజపల్లి, తోకలపల్లి, శాలపల్లి, చెల్పూర్ గ్రామంలోని ప్రతి ఇంటి నుండి కలశం, మంగళహారతి, ప్రతి ఇంటి నుండి బిందెడు మంచినీరు తీసుకువచ్చి మహాదేవునికి జలాభిషేకం చేసి దేవుని కృపకు పాత్రులు కావాలని అర్చకులు శంకరయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఆషాడమాసం తొలి సోమవారం కావడంతో స్వామి వారికి 18రకాల ద్రవ్యాలతో మహాన్యాస రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు విధిగా బుధవారం హాజరుకావాలని విజ్ఞప్తి చేసారు.

## ఎన్నికల లబ్ధి కోసమే బీసీలకు రుణాలు

చందుర్తి, ప్రభాతవార్త :
ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ కులాలకు రుణాల ప్రకటించారని చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. సోమవారం ఆయన చందుర్తిలో మాట్లాడుతూ విభజించి పాలించు అనే సూత్రాన్ని నమ్ముకొని ఈసారి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కేసీఆర్ చూస్తున్నారన్నారు. బీసీ బంధు కొన్ని కులాల వారికే మాత్రం ప్రకటించి మరికొందరు బీసీలను విడగొట్టే దుర్మార్గపు చర్యకు పూనుకున్నారని ధ్వజమెత్తారు. 10 లక్షల రూపాయల దళిత బంధు, వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఎలాంటి సర్టిఫికెట్లు అడగకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను మభ్యపెట్టి లక్ష రూపాయల సాయం అందిస్తానని చెబుతూ పలు రకాల సర్టిఫికెట్లను అడగడంక ఏసీఆర్ నయవంచనకు నిదర్శనమన్నారు. నేటితో బీసీ బంధు గడువు ముగుస్తుండడంతో ప్రజలు మీసేవా కేంద్రాల ముందు పడిగాపులు కాస్తున్నారని, ఒకవైపు ఎండల తీవ్రత ఉక్కపోతతో ప్రజలందరూ సతమతమవుతుంటే బీసీబంధు కోసం ప్రజలు తిండి తప్పలు లేకుండా ఎండకు ఎండుతూ ఉక్కపోతను భరిస్తూ మీసేవా కేంద్రాలలో నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువకులకు బీసీలకు ఉపాధి కల్పించేవని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాల పాలనలో బీసీల కోసం ఖర్చు చేసింది శూన్యమన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిన కేసీఆర్ సబ్బండ వర్గాలను మోసం చేసి మళ్లీ గద్దెనెక్కాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. కేసీఆర్ చేస్తున్న మోసాలను, అవినీతి, మాయమ ఆటలను యావత్ తెలంగాణ ప్రజలు చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను గద్దె దించడం ఖాయమన్నారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి బీసీలు మోసపోవద్దని, కేవలం ఎన్నికల కోసమే బీసీ బంధు పథకం తీసుకువచ్చారు తప్ప ఎవరికి బిసి బంధు అమలు కాదన్నారు. కొద్ది మందికి మాత్రమే రుణసాయం చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

తంగళపల్లి, ప్రభాతవార్త :
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి పోలీసు స్టేషన్ ఆవరణలో రూరల్ సిఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- వృద్ధులకు పండ్లు పంపిణీ**



తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస్ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్ మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రజాధరణ పొందిన ప్రజా నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉండేందుకు రాహుల్‌గాంధీ ముందుకు వచ్చారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశంకోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని రాహుల్ నేతృత్వంలో పార్టీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసంకాంగ్రెస్ పార్టీ అనునిత్యం పేదల పక్షాన ఉండి ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల భాను, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మోర లక్ష్మీరాజం, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, కటకం రాజశేఖర్ కొత్త రవిగౌడ్, ఎడమల భూపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కరుణాకర్, ప్రశాంత్‌రెడ్డి, కాళిదాసు, గొంటి అనుష్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపల్లెలో హరితోత్సవ సంబరాలు

**- మొక్కలు నాటిన సర్పంచ్ నక్క రేవతి**

తంగళపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని తంగళపల్లి మండలంలోని పాపయ్యపల్లె గ్రామంలో సర్పంచ్ నక్క రేవతి ఆధ్వర్యంలో హరిత ఉత్సవ సంబరాలు జరిపి మహిళలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో గ్రామస్తులందరూ భాగస్వాములై మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలు

## కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనిపిస్తున్నా కూడా కండ్లు చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ముత్తారం మండలం ఒడేడు వంతెన వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 40 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి మంథని నియోజక వర్గ ప్రజలు అవకాశం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. కేవలం నాలుగేళ్ల కాలంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంథని నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తుంటే దాన్ని కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆనాడు అధికారంలో ఉండి మంత్రులుగా ఉన్న సమయంలో ఖమ్మంపల్లి, ఒడేడు బ్రిడ్జీలు కట్టించాలని ఆలోచన, సోయి ఎందుకు రాలేదని, ఎన్ని ఏళ్లు ప్రజలను మభ్య పెట్టి ఓట్లు వేయించుకుంటారని అన్నారు. నియోపజక వర్గంలో ప్రజల కష్టాలు తీర్చేలా 23 బ్రిడ్జీల నిర్మాణాలను పూర్తి చేసిన చరిత్ర పుట్ట



మధూకర్‌కే దక్కితుతుందని అన్నారు. అయితే కొన్ని కారణాలతో నిర్మాణ పనుల్లో ఆలస్యం జరుగుతున్న ఒడేడు బ్రిడ్జీని చూపిస్తూ బ్రిడ్జీ నిర్మాణం ఎందుకు చేయలదేఇన ప్రశ్నించడం, పిండాలు పెట్టడం సిగ్గు చేటని అన్నారు. మరోసారి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఎర్రవెల్లి పాపారావు, ఇల్లందుల అశోక్, పూదరి మహేందర్, రాగుల సతీష్, నరెడ్ల రమేష్, దాసరి దామోదర్, నరెడ్ల రాములు, కట్ట వీరాచారి, నాగుల గణేష్, కెంగర్ల లక్ష్మణ్, మండ సమ్మయ్య తదితరులున్నారు.

# పచ్చదనంతో తెలంగాణ సస్యశ్యామలం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న హరితహారంతో తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో సస్యశ్యామలంగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సుద్దాల గ్రామంలో డి 86 కాలువ గట్టుపైన సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా హరితహారంలో లక్షలాది మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కలకళలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. మొక్కలను నాటి ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని, తద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ కాసర్ల అనంత రెడ్డి, ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, పురం ప్రేమ్ చందర్ రావు, ధీకొండ భూమేష్, సర్పంచ్ కాసర్ల అంజలి, ఎంపిటిసి నిర్మల ఓదెలు,



రాజు, బొంకూరి అయిలయ్య, శ్రీనివాస రావు, ప్రశాంత్, బోయిని ముత్యాలు, సదయ్య, శ్రీనివాస్, సతీష్, కిషన్ రావు, పోచాలు, గ్రామ పాలక వర్గం, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా హరితోత్సవం

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలో సోమవారం వివిధ గ్రామాల్లో దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం తాడికల్, లింగాపూర్, కాచాపూర్, కేశవపట్నం తో పాటు తదితర గ్రామాల్లో సంపద వనాలు ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో కాజా బషీరుద్ధీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రోజు రోజుకు పర్యావరణం కలుషితం అవుతుందని, పెద్ద ఎత్తున మొక్కలు పెంచడం ద్వారానే కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కీసర సుజాత సంపత్, అంతం వీరారెడ్డి,



కొండ్ర రాజయ్య, ఎంపిటిసి బుద్ధార్తి సంపత్ వరలక్ష్మి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఏపివో కూన శారద, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# అకుపచ్చని తెలంగాణ సిఎం కేసీఆర్ లక్ష్యం

## మున్సిపల్ పరిధీలో 2000 మొక్కలను నాటిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఆకు పచ్చని తెలంగాణను నిర్మించడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక విరివిరిగా మొక్కలను నాటి వాటిని కాపాడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధీలో హరితహారం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని మాచనపల్లి రోడ్డులో హరితహారంలో భాగంగా సుమారు రెండు వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి సిఎం కేసీఆర్ కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా హరితహారం పేరుతో మొక్కలను నాటి వాటికి జీవం పోస్తున్నాడని చెట్లు బాగుంటేనే వర్షాలు సమృద్ధిగా పడతాయని నేటి మొక్కే రేపటి వృక్షమని ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటడం అలవాటు చేసుకుంటే రాబోయే తరానికి చాలా ఉపయోగంగా ఉంటుందని అన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ దొరకక ఎంతో మంది మృత్యువాత పడ్డారని, మొక్కలను నాటి చెట్లను పెంచితే ఆక్సిజన్ కోనుక్కోవాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, పొనగంటి సారంగం, శ్రీలత, సదానందం, రవీందర్, శ్రీనివాస్, రమేష్, వీరన్న, సదానందం, మాధవి, శివ శంకర్, నాయకులు నరేష్, మున్సిపల్ సిబ్బంది మహేష్, కొడెం రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రూరల్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన కోరే కిషోర్


జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట రూరల్ సిఐ గా కోరే కిషోర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు జమ్మికుంట రూరల్ సిఐ గా విధులు నిర్వహించిన జవ్వాజీ సురేష్ బదిలీపై ఆసిఫాబాద్ కు వెళ్ళగా సిరిసిల్ల సిసిఎస్ లో సిఐగా పనిచేసిన కోరే కిషోర్ జమ్మికుంట రూరల్ సిఐగా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీణవంక, ఇల్లందకుంట మండలాలలో శాంతిభద్రతలకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నన్ను నేరుగా కలవచ్చని అని అంతేకాకుండా శాంతి భద్రతల విషయంలో ఎవరైనా విఘాతం కల్పిస్తే సహించేది లేదని అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా నన్ను పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ రెండు మండలాల ప్రజలు, నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని, శాంతిభద్రతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించలేదని ఆయన అన్నారు.

## చిగురుమామిడి విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో ఏఈగా ప్రకాషం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రం విద్యుత్ సెక్షన్ ట్రాన్స్‌కో నూతన ఏఈగా మంథెని ప్రకాషం విధుల్లో చేరి బాధ్యతలు తీసుకున్నారు. వీరు పెద్దపల్లి జిల్లా నుండి బదిలీపై చిగురుమామిడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఇంచార్జీగా లక్కిరెడ్డి రాజిరెడ్డి కొనసాగిన నేపథ్యంలో రెండు సెక్షన్‌లు ఇందుర్తి, చిగురుమామిడి ఒక్కరే చూసుకోవడం వలన శాఖ పర ఇబ్బందులు నేటి నూతన ఏఈ నియామకంతో తీరిపోనున్నట్లు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది ఈ సందర్భంగా నూతన ఏఈకి స్వాగతం పలికారు.

## తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మున్నూరుకాపు సంఘ నాయకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘ పిలుపు మేరకు సోమవారం రోజున చిగురుమామిడి మండల మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు కంది శంకర్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ జింక జయంత్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు 40లక్షల మందికి పైగా ఉన్నారని, అందరూ పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉండగా, ఆర్ధిక పరిస్థితులు అనుకూలించక, ఉన్నత విద్యను అభ్యసించలేక, విద్య, ఉపాధి ఉద్యోగ రంగాలలో వెనుకబడిపోయి కూలీలుగా మారుతున్నారని, మా బిడ్డల అభివృద్ధి కోసం మా న్యాయమైన కోరికలు మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వినతి పత్రంలో కోరారు. మున్నూరుకాపుల న్యాయమైన కోరికల్లో కోకాపేట మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి మరిన్ని ఆర్ధిక నిధులు మంజూరు చెయ్యాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాల్లో ఒక్కో జిల్లాలో ఎకరం విస్తీర్ణంతో విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ భవనాలను నిర్మించుట కొరకు నిధులు మంజూరు చెయ్యాలని, మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఐదు వేల కోట్ల రూపాయల నిధులు కెటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు కంది శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరుకాపు సంఘ ప్రధానకార్యదర్శి కానవేని శివకుమార్, వివిధ గ్రామాల మన్నూరుకాపు సంఘ గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు కయ్యం వీరయ్య, గంధం నారాయణ, బుద్ధార్థి మహేందర్, ఆది శ్రీకాంత్, గంర్డత్ భీమయ్య, కానవేని మచ్చయ్య, జవాజి రామలు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు చెట్లు ఆధారం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో/ప్రభాతవార్త :** మానవ మనుగడకు చెట్లు ఆధారమని, జీవకోటికి ప్రాణవాయువు అవసరమని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ బతుకమ్మ కుంట అటవీ క్షేత్రం, ధర్మపురి మండలం నెరెళ్లలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం అబ్బురపరిచే విధంగా తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రణాళికబద్దంగా, భావితరాల వారికి పర్యావరణ సంపదను అందించేందుకు ప్రవేశపెట్టి, ఇప్పటి వరకు 8 విడతల్లో రాష్ట్రంలో 230 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యం కాగా, 273 కోట్ల మొక్కలు అధికారుల కృషి, ప్రజల భాగస్వామ్యంతో నాటి సంరక్షించడం జరిగిందని తెలిపారు. మొక్కల సేకరణకు జిల్లాలో నర్సరీలను ఏర్పాటు చేయడం, అవసరమైన మొక్కలు పెంచడం జరిగి, ఆయా ప్రాంతాలలో పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందని అన్నారు. స్థానిక సంస్థలలో 80 శాతం మొక్కలు సంరక్షించడానికి చట్టం రూపొందించడం జరిగిందని అన్నారు. జెడ్పి చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ ఆ కాలంలో అశోకుడు చెట్లు నాటాడని మనం పుస్తకాల్లో చదివాం...కానీ రాష్ట్రంలోని ప్రజలకు అవసరమైన పచ్చదనం అందించాలనే ముందుచూపుతో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి, 7.78 శాతం గ్రీనరీ కవరేజ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ భావితరాల వారి జీవనానికి అవసరమైన వాయువు, నీరు అందించడానికి మొక్కల పెంపకం దోహదపడుతాయని అన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేయడం, అవసరమైన మొక్కలు పెంచడం జరుగుతున్నాయని, గ్రీన్ యాక్షన్ ప్లాన్‌తో సుందరీకరణ పనులు



చేపట్టడం, మొక్కలను సంరక్షించడం జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 409 పల్లెప్రకృతి వనాలు, 90 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 13 ఎకరాలలో 10 బ్లాకుల్లో దశాబ్ది వనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సారంగాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర ఆలోచనలతో హరితహారం పవిత్ర కార్యక్రమాన్ని రూపొందించి ప్రపంచంలోనే 3వ అతి పెద్ద ప్రయత్నమని అన్నారు. యాదాద్రి మోడల్‌లో మొక్కలను పెంచడం జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తదితరులకు ప్రశంసాపత్రాలు మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధురి, స్థానిక సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపిపి, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌వి**

# చీకటి ఒప్పంద రాజకీయాలు

**-గతంలో జరిగిన నేరెళ్ల, కార్ఖానగడ్డ ఘటనల్లో పొన్నం చేసిన రాజకీయాలు ఇందుకు నిదర్శనం**

**-ప్రజలందరికి పొన్నం రాజకీయాలు అర్థమయి పలు ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా చేశారు**

**-బండి సంజయ్‌పై పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రం ఖండిస్తున్నాం**

**-బహిరంగ చర్చకు ఎప్పుడైనా సిద్ధం**

**-బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు వ్యాఖ్యలు**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన చీకటి రాజకీయాలతో ఉనికి లేకుండా పోయారని, మళ్లీ ఉనికి కోసం పాకులాడుతున్నారని, అందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కుమార్‌పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని, పొన్నం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు తెలిపారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లోగడనేరెళ్లలో జరిగిన దళితుల ఘటనను పక్కదారి పట్టించడానికి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వ్యవహరించిన తీరు, మంత్రి కేటీఆర్‌కు చేసిన మేలు రాజకీయాలు అందరికి తెలుసన్నారు. అలాగే కరీంనగర్ పట్టణంలోని కార్ఖాన గడ్డలో ఎలక్షన్ సందర్భంగా జరిగిన గొడవలు ఎవరి స్వలాభం కోసం చేయించారో, దాంతో ఎవరికి మేలు జరిగిందో పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ రాజకీయాలు ప్రజలందరికీ అర్థమయ్యాయని, అందుకే పలు ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ కూడా రాలేదని, ప్రజలు పొన్నంను తిరస్కరిస్తున్నారనే విషయం గుర్తుపెట్టుకుని మాట్లాడితే మంచిదన్నారు. బండి సంజయ్ ఖర్చంతా గంగుల కమలాకర్ భరిస్తున్నారని, ఈటల రాజేందర్‌కు ప్రాధాన్యత తగ్గించడానికి పాదయాత్ర చేస్తున్నారనడం పొన్నం ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణేనికి ఉన్న బొమ్మా, బొరుసు లాంటివని, చివరికి కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ సహ ఎవరికి ఏ పదవులు కట్టబెట్టాలో డిసైడ్ చేసేది ప్రగతి భవన్ నుంచి కేసీఆర్ అని, తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేస్తే, బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లేన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక పార్టీ మోడీ నేతృత్వంలోని బీజేపీ మాత్రమేనని, బండి సంజయ్ పాదయాత్రతో బీజేపీకి పెరిగిన గ్రాఫ్‌ను చూసి కేసీఆర్ గుండెల్లో వణుకు మొదలైందని, అందుకే కాంగ్రెస్ పార్టీని లేపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. పొన్నం ప్రభాకర్ చేసిన సవాళ్లకు, బహిరంగ చర్చకు బిజెపి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు.

# రైతు ఆలోచనతోనే...కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

**-ఈనెల 21న కేబుల్ బ్రిడ్జి ప్రారంభం**

**-ముఖ్య అతిథిగా రానున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**

**-సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** 2012-13 సంవత్సరం తెలంగాణ ఉద్యమ సమయంలో ఓ రైతు ఆలోచన విధానంతో సదాశివపల్లి మానేరుపై కేబుల్ బ్రిడ్జి నూతనంగా ఎంతో అద్భుతంగా నిర్మించుకోవడం జరిగిందని సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని జీవి.రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సదాశివపల్లి మానేరుపై కరీంనగర్ బైపాస్, కమాన్ వరకు నాలుగు లైన్ల రహదారిని నిర్మించడం జరిగిందన్నారు. సదాశివపల్లి నుండి మానేరు పై కిలోమీటర్‌నర కేబుల్ బ్రిడ్జిను 224 కోట్ల రూపాయలతో దేశంలోని మూడవ స్థానంగా బ్రిడ్జి నిర్మించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 450కోట్ల రూపాయలతో చేపట్టిన రివర్ ఫ్రంట్ మరో ఏడాది కాలంలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్‌కు కేబుల్ బ్రిడ్జి ఆణిముత్యంగా నిలబడిందన్నారు. 2012-13లో మానకొండూర్ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ మానేరుపై ఒకటి వంతెన ఉండడంతో వర్షాకాలం దృష్ట్యా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, కమాన్ చౌరస్తానుండి హౌసింగ్ బోర్డ్ బైపాస్ మానేరు పై సదాశివపల్లి వరకు చిన్న బాట ఉండేదని అదేవిధంగా బ్రిడ్జి నిర్మించుకుంటే పలు మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని సదాశివపల్లి గ్రామానికి చెందిన రైతు చెప్పిన ఆలోచన విధానాన్ని విన్న బోయినపల్లి వినోద్‌కుమార్, గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్



ఆలోచన చేసి రైతు ఆలోచన బాగుందని వెంటనే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో సదాశివపల్లి మానేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 21న రానున్నారని తెలిపారు. ఈనెల 21, 22 రెండు రోజులపాటు కేబుల్ బ్రిడ్జిపై లేజర్ లైట్స్, ఫౌండేషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జీవిఆర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, రామంచ గోపాల్‌రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రామాంజనేయ, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, కదారి ప్రభాకర్, శ్యాంసోన్, దండబోయిన శేకర్, పురం అనిల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జయంతి

**తిమ్మాపూర్ :** మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆవ జ్యోతి, పేదల పెన్నిధి, ప్రతి క్షణం ప్రజల కోసం, ప్రతిఆలోచన దేశం కోసం, ప్రతి అడుగు, ప్రజల శ్రేయస్సు కోసం, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కోసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి అనిల్ కుమార్, ఎస్ ఎల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో రాహుల్‌గాంధీ పేరు మీద ప్రత్యేక పూజ అర్చన కార్యక్రమాలను నిర్వహించి వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ ప్రజలను భారత్‌జోడో యాత్రతో దేశంలో నెలకొన్న విద్వేశాలను తొలగించి ఏకతాటిపై నడిపించి ప్రజల మన్ననలను పొందితే ఓర్వలేని మోదీ పార్లమెంట్‌లో అదానిపై మాట్లాడినందుకు పార్లమెంట్ నుండి రాహుల్‌గాంధీని బహిష్కరించి అక్కను వెళ్లదీసుకున్నారన్నారు. అది గమనించిన కర్ణాటక ప్రజలు అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడం శ్రీనివాస్, అరెల్లి రమేష్ గౌడ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సప్పి రవి, మర్రి వీరారెడ్డి, జెలేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకుపచ్చ తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆకుపచ్చ తెలంగాణ సిఎం కెసిఆర్ లక్ష్యం అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అంతర్గాం మండలంలోని కుందనపల్లి జిపి పరిధిలో గల రైల్వే బ్రిడ్జి వద్ద ఉన్న కన్నాల అటవీ బ్లాక్‌లో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పాల్గొన్నారు. కుందనపల్లిలోని కన్నాల రిజర్వ్ ఫారెస్ట్‌లో విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద పచ్చదనం పెంపొందించేందుకు జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలపూ రూపొందించిన గ్యాలరీని పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, రామగుండం కమీషనర్ సుమన్ రావు, వైస్ ఎంపిపి మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎఫ్ఆర్ఓలు సిహెచ్.నాగయ్య, వి. శ్రీనివాస్ రావు తదితరులున్నారు.



## దొంగలను పట్టుకున్న వన్‌టౌన్ పోలీసులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటోలో అనుమానాస్పందంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారిని తనిఖీ చేయగా, నాలుగున్నర తులాల బంగారం, వెండి, ఒక బైక్, ఆటో స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారించగాగత కొన్ని రోజులుగా ఇళ్లలో దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నారని తెలిపారు. గోదావరిఖని కాకతీయ నగర్‌కు చెందిన ఐత వెంకటేష్, బెజ్జంకి పృథ్వీ రాజ్, రేణికుంట్ల రవితేజ, తాడబోయిన సాయి క్రిష్ణలను అరెస్ట్ వీరిని రిమాండ్ చేసి జైలుకు పంపించినట్లు సోమవారం విలేకరుల సమావేశంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద రావులు తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ రమేష్, ఎఎస్ఐ మల్లయ్య, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ గోపతి వెంకటేష్, తిట్ల శ్రీనివాస్, కనకం సురేష్‌లను సిఐలు అభినందించారు.



# ట్రాన్స్ జెండర్లు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

- ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటర్ కార్డు కోసం ఫారం 6 నింపి సమీప బిఎల్ఓకు అందజేయాలి
- ముగ్గురు ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని ఉన్న ట్రాన్స్ జెండర్లు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు ట్రాన్స్ జెండర్లకు కలెక్టర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికి 17 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు అందజేశామని తెలిపారు. గుర్తింపు కార్డుల కోసం జిల్లా సంక్షేమ అధికారి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కరీంనగర్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటర్ కార్డు కోసం ఫారం 6 నింపి సమీప బిఎల్ఓకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ట్రాన్స్ జెండర్లకు కావలసిన అన్ని సర్టిఫికెట్లను జిల్లా యంత్రాంగం అందజేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నికల సంఘం ట్రాన్ జెండర్లకు ఓటు హక్కు కల్పించిందని, ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, డిసిపి శ్రీనివాస్, ఆర్డిఓ ఆనంద్కుమార్, ఇంచార్జి డిడబ్ల్యూఓ సబిత, సఖి సెంటర్ అడ్మిన్ లక్ష్మి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- అపోహాలను సృష్టించే వాట్సాప్ మెసేజ్లను చూసి తొందరపడవద్దు
- ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**కరీంనగర్ ప్రభాతవార్త:** బక్రీదు పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బక్రీదు పండుగ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ముస్లిం, హిందూ మత పెద్దలతో, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ల పరిధిలోని ఈద్గాల వద్ద శానిటైజేషన్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి వాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను వధించరాదని, అనారోగ్యంతో ఉన్న పశువులను కూడా వధించరాదని ఆయన అన్నారు. జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని, అవి 24 గంటలు పని చేస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ చెక్ పోస్టుల వద్ద పశువులను పశు సంవర్ధక శాఖ డాక్టర్లచే జారీ చేసిన సర్టిఫికెట్ ఉన్న వాహనాలను మాత్రమే పంపించాలని ఆయన తెలిపారు. పండుగ సందర్భంగా మున్సిపల్ నీరును సరఫరా చేయాలని అన్నారు. పశువులను వధించే సెంటర్ల వద్ద బ్లీచింగ్ పౌడర్ సప్లై చేయాలని అన్నారు. వేస్టేజ్ కలెక్షన్ కొరకు కటింగ్ బ్యాగులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. వాటిని వెంట వెంటనే అక్కడినుంచి తరలించాలని అన్నారు. మేజర్ గ్రామపంచాయతీలలో ముస్లిం కమ్యూనిటీ ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కూడా పై ఏర్పాట్లను చేయాలని, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఆవులు, దూడలు, అనారోగ్యంతో ఉన్నవాటిని వధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బక్రీద్ రోజు శానిజేషన్ ముఖ్యమని ఆయన తెలిపారు. మున్సిపల్ సిబ్బంది వెంట వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. బక్రీద్ పండుగలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. పండుగలను సోదర భావంతో కలిసి మెలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో పండుగలను హిందూ ముస్లింలు సోదర భావంతో, ఐకమత్యంతో జరుపుకుంటారని అన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు తెలియజేయాలని, ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలో తీసుకోవద్దని, పశువులను అక్రమంగా రవాణా చేస్తే సంబంధిత ఎస్హెచ్ఓకు తెలియజేయాలని అన్నారు. అపోహాలను సృష్టించే వాట్సాప్ మెసేజ్లను చూసి తొందర పడవద్దని అన్నారు. జిల్లాలో ఆరు చెక్ పోస్ట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంగాధర మండలంలోని కుర్మపల్లి, చొప్పదండి మండలం ఆర్నకొండ, కొత్తపెల్లి మండలం చింతకుంట, కరీంనగర్ రూరల్ మండలం, మగ్దుంపూర్, హుజురాబాద్ మండలం పరకాల ఎక్స్ రోడ్, మానకొండూరు మండలం శంషాబాద్ వద్ద చెక్ పోస్ట్లను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిసిపి శ్రీనివాస్, ఆర్డీఓ ఆనంద్కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి నరేందర్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మధుసూదన్, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం, హిందూ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంతో రాష్ట్రమంతా పచ్చదనం



- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకొని 9వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని,హరితహార కార్యక్రమంతో రాష్ట్రమంతా పచ్చగా మారుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నేరెళ్ల గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై జెడ్పి ఛైర్పర్సన్ దావ వసంత,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుచూపుతో రాష్ట్రంలో ఇప్పటి వరకు 2 కోట్ల 73 లక్షలు మొక్కలు నాటి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకై ఒక ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నారని,ఇంకా 2 కోట్ల 30 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రికి రాణి ఆలోచన ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక దృఢ సంకల్పంతో సమాజ శ్రేయస్సు కోసం ఇట్టి పథకాన్ని ప్రవేశపెట్టారని,ఓట్ల కోసం కాదని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటుచేస్తూ,ఆయా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గ్రామ సర్పంచులను ఇతర అధికారులను,భాగస్వామ్యం చేస్తూ ప్రతి గ్రామం పచ్చదనంతో నిండిపోయేలా నిరంతరం కృషి చేస్తున్నారని,అందుకు గ్రామ ప్రజల సహకారం తోడైందని అన్నారు.అంతకుముందు గ్రామంలో రూ.65 లక్షల నిధులతో సిసిరోడ్డు,ఎస్సీ కమ్యూనిటీ భవనం,వైకుంఠదామం నిర్మాణాల కోసం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్రెడ్డి,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,గ్రామ సర్పంచ్ కలిగిరి వసుంధర,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగా పర్లపల్లి గ్రామానికి అవార్డు జిల్లాకు గర్వకారణం

- పర్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామపంచాయతీలు పని చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఉత్తమ గ్రామపంచాయితీగా ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్, లిక్విడ్ అండ్ ప్లాస్టిక్ వేస్టేజ్ పచ్చదనం పరిశుభ్రత విభాగాల్లో అవార్డు పొందిన తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం మిగిలిన అన్ని గ్రామపంచాయతీలకు ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్తో పాటు ప్లాస్టిక్ వేస్ట్, మేనేజ్మెంట్ లిక్విడ్ అండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ విభాగాల్లో, పరిశుభ్రత పచ్చదనం విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామంగా పర్లపల్లి నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితీ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్లోని రవీంద్రభారతిలో జరిగిన పల్లెప్రగతి దినోత్సవంలో అవార్డును తీసుకొని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ గ్రామాన్ని మరిన్ని గ్రామాలు ఆదర్శంగా తీసుకొని ఆదిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రత, పచ్చదనంతో ఉండేలా కృషి చేసిన గ్రామసర్పంచ్ మాదాడి భారతి నర్సింహారెడ్డి, ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్, ఎంపీడీఓ రవీందర్ రెడ్డిలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో హరితోత్సవం

- మొక్కలు నాటిన పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి మొక్కలను నాటారు. శాస్త్రీయ పద్ధతిలో మొక్కలు నాటిన తర్వాత నీళ్లు పోశారు. హరితోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు కార్యాలయాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కల పరిరక్షణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. కమీషనరేట్ వ్యాప్తంగా విడతల వారీగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని కొనసాగించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి (శాంతి భద్రతలు) ఎస్.శ్రీనివాస్, అడిషనల్ డిసిపి (సిఏఆర్) ఎం. భీంరావు, ఏసీపీలు సి .ప్రతాప్, పి.కాశయ్య, ఎస్బిఐ జి. వెంకటేశ్వర్లు, సృజన్ రెడ్డి, ఆర్ఐలు శేఖర్ బాబు, సురేష్, మురళి పాల్గొన్నారు.